శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౨౫. { ధాతృనామసంవత్సరము. చైత్ర వైశాఖమాసములు. } సంచిక ౧.



కాకినాడ:

కొత్తపల్లి సూర్యరావుచేఁ బరిషత్కార్యాలయమునఁ
బ్రకటింపఁబడినది.

చందా, పోస్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-౦-౦.
విడిసంచిక రు ౦-౮-౦.

సం. 1936 మార్చి, ఏప్రిల్ మాసములు.

విషయసూచిక.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)



కాకినాడ:

ధాతృనామసంవత్సరము.

సంపుటము ౨౫.

1936-37.

ధాతృనామసంవత్సర విషయసూచిక.

౨౫ వ సంపుటము.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౫. { ధాతృనామసంవత్సరము. చైత్రవైశాఖమాసములు. } సంచిక ౧.

స్వవిషయము.

ఆంధ్రసాహిత్యపరిషత్తును స్థాపించి యిరువదియైదేం డ్లయిన
పరిషత్పత్రిక మొదలిడి యిరువదినాల్గేండ్లు గడచి యిరువదియైదవవే
డు జరుగుచున్నది. మొత్తమున రెండిటికిని రజతోత్సవసమయ మని
చెప్పవచ్చును. పరిషత్తున కింతదనుక మహారాజులు నుదారులు న
వారిచేతనే పోషణము జరుగుచున్నది. కాని భాషాభిమానులు, భా
వేత్తలు, విద్యాధికులు చేయు సాయము చాలఁ దక్కువ. పరిషత్తునకే
మహారాజులెల్లరుఁ దోడ్పడుచున్నా రని తక్కినవారు కొందఱు తలం
చున్నారు. సత్యమేకాని వారుచేసిన సాయము పరిషత్కార్యము లన్నిం
నిర్విఘ్నముగా జరగుటకుఁ జాలదు. చెఱకు తీపి యని వేళ్ళతో సమ
జూడరు. ఇచ్చిన మహోదారు లిచ్చిరి. ఇచ్చిరికావుననే యీరజతోత్
ము లోకము చూడఁ దటస్థించినది. ఇఁకమీఁదఁ బరిషత్తునకు దేశ
మానులు, భాషాభిమానులు నగు ధనికులు విద్యాధికులుఁ దోడ్ప
మఱికొంతకాలము నిర్విఘ్నముగా జరుగఁగలదు. తమతమ మిత్ర
ప్రోత్సహించి పూర్వపాఠకులును గ్రొత్తపాఠకులం జేర్చి విద్యాభిమా
లును దోడ్పడఁ గోరుచున్నారము.

దేశమునకుఁ గావలసినది మొకట విద్య, దానితోడ్పాటులే
మఱి దేని కెవ్వ రెన్ని చేసినఁ బ్రయోజనమేమి? మూలమునకుఁ దో
దము చేయనిదే శాఖలలో నంటుగట్టఁదలఁచిన నత్తుకొనక వెఱ్ఱిత

వేయును. శుష్కవాదములను విని మెచ్చువారే కాని నిశ్శబ్దముగఁ బని చేయుచున్నవారి నాదరించువారు తక్కువ.

శ్రీసూర్యరాయాంధ్రనిఘంటువు ప్రథమసంపుటము ముద్రణము పూర్తియైనది. వేయిపుటలలో నచ్చులుముగిసినవి. త్వరలోనె తక్కిన సంపుటములు వెలువడును. ఇప్పుడీప్రథమసంపుటము, వెల రు. 5-0-0. పోస్టువ్యయములు కొనువారే భరింపవలయును.

ఈవత్సరమున రఘునాథరాయల రామాయణమును*, చిత్రకవి పెద్దనార్యుని లక్షణసారసంగ్రహమును బ్రకటింపఁదలఁచితిమి. ఆంధ్ర భాషావాతావరణమున విప్లవసూచకములు గన్పడుచున్నవి. కర్ణాటకేరళాదివాఙ్మయముల యాధునికస్థితిని గూర్చి పండితాభిప్రాయములఁ బ్రకటించితిమి. వారినిశ్చితాభిప్రాయములే యాంధ్రలోకమునకు మార్గదర్శకము లగుఁగాక. ప్రథమమునుండియు నీపరిషత్తు భాషావిషయమై తన యుద్దేశమును స్పష్టముగఁ దెలుపుచునేయున్నది. ప్రాచీనులవలె సంస్కృతభాషాపాండిత్యము నాధునికులు తమతమ రచనములఁ గన్పఱుప నక్కఱలేదు. సులభశైలిని సలక్షణముగ వ్రాయవచ్చును. భాష నియమసహితము గా దనియే మామతము. ఆంధ్రభాషాభ్యుదయమే పరిషత్తునకు ముఖ్యకర్తవ్యము. ఆసముద్దేశముతోడనే యింతవఱకు భాషాసేవ యొనర్చినది. ఇంకను జేయఁగలదు.

చిన్నిపూలు.

—: నిడుదవోలు వేంకటరావుగారు బి. ఎ. కాకినాడ. :—

శ్రీవాగ్దేవీత్రయము, పావిర్భావములఁ ద్రిజగదాధారం బౌ
శ్రీవిద్యాశక్తికి నై, శ్రీవాగ్దేవినిఁ దలంతుఁ జిత్తములోనన్. ౧

తమ్మినెలఱచూలినెమ్మోముఁదమ్మితోఁట
నాటుకొనునట్టి మేటి రాయంచకోదమ
సర్వశుక్ల, సరస్వతి, సర్వకాల
మధివసించుత మామానసాంతరముల. ౨

---

*దీనికి సంపూర్ణప్రతి యెవ్వరైన సంపాదించికొనినచో మాకొక్కసారి పంపఁగోరెదము.

గీ. త్రిభువనోపాస్యమై బుధోద్గీత యగుచు
నమృత మాతృకళామయిమైన వాణి
నక్షర గ్రంథరూపాప్తి నలరఁజేయు
ప్రాక్కవుల కెల్ల మున్న మోవాక మిదియ.

గీ. ప్రకృతివికృతుల భేదంబు వర్ణసంజ్ఞ
నాగమ క్రియ ద్రుతగతి నతకరించి
కళకుఁ గళమైన దానినిఁ గాంచుఁ డంచుఁ
దెలుపు నిన్గొల్చువారలపలుకు వాణి !

గీ. గురువులను బొందు సర్వలఘుత్వసరణి
యతులనుం గల్గు పెక్కుసంగతు లటంచుఁ
దుదవివర్ణంబుఁ జెందక మొదలఁ దుదల
వర్ణసంబంధమునఁ గీర్తివఱలుసుకవి !

క. మొలఁబొడలతోలుమేనం,బొలుపగుజపరాలు,కేల ముమ్మొనవాల
దలపై వెన్నెలజాలును, మలప్రోలుచు వెల్లడాలమును నీకుశివా!

క. కడలకడ,తలఁపుకొన,ప్రా,చదువులతుది, యెఱుకచివరనుంగలనిన్ను
ముడివడలునెడఁదచూపుల, గడిఁగనుజడదారులేని గనలేరు శివా

క. మను, నీరు, నిప్పు, వలి, విను,
వినురతనము, నెలయు, గేస్తు పేరులు గా నీ
యెనిమిదిరూపుల నెల్లర
మనఁ జూచెడునీకు నివియె మన్ననలు శివా !

క. కలిమియు లేమియు నొకటిగఁ
దలఁచుచుఁ బెన్గొలల రోసి, తాలిమికొలుకుల్
దలఁగిన వారల నెఱుకలు
నెలవులుగా నుండుదీవు నెఱిదోఁప శివా !

క. ఇక్కన్నుగలుగుదొరలకు, నెక్కటియై, యెఱుకగలుగు నెల్లరకును
జక్కటియై, యలరారెదు,ముక్కంటీ! నీకుఁ జిన్నిపూ లివిగొను

ఆంధ్రభాషయందలి ద్రుతస్వరూపములు.

ఈవిషయమునుగూర్చి ఎర్నాకులము కాలేజియందు ప్రధానాం ధ్రోపన్యాసకు లగు యల్. వి. రామస్వామి అయ్యరుగారిచే బెంగుళూరు మిథిక్ పత్రికయం[1]దొక విపులమగు వ్యాసము ప్రకటింపఁబడినయది. వీరు భాషాశాస్త్రపరిశోధకులు- ద్రావిడభాషాచరిత్రమునకు సంబంధించిన పెక్కు వ్యాసములను వ్రాసి యాంగ్లభాషాపత్రికలయందు ప్రచురించు న్నారు. అవి ద్రావిడభాషలలోనికిఁ బరివర్తింపఁబడినచో నాయావిష యములఁ బండితులు చర్చించుట కనుకూలముగ నుండియుండును. ఆంధ్ర మునఁ గలద్రుత మిటీవల వచ్చినది కాదు. ప్రాచీనభాషలయందలి ప్రత్య యములు కొన్ని మాఱి మనభాషయందు ద్రుతస్వరూపమును గాంచినవి. వైయాకరణులు "ద్రుతాఖ్యో నః" అనుసూత్రముచే ద్రుతమును నిర్ణ యించి "లుక్సంశ్లేషానాది" యిత్యాదిసూత్రములచే సంధిసమాసాముల దిపొందు మార్పులను విధించియున్నారు. పాశ్చాత్యులీద్రుతస్వరూప మును సరిగ గ్రహించి యుండలేరు. కాల్డ్వెలు తనద్రావిడభాషా వ్యాక రణమున దీనినిగూర్చి విమర్శించుచు (పు. 175. తృతీయముద్రణము) ది యచ్చులకలయికను నిరోధించుటకై కైకొనఁబడినదని యూహించిరి (Hiatus-filler). కాని యీయూహ పొరపాటని రామస్వామి అయ్య గారు, రామకృష్ణయ్యగారు మొదలగు భాషాశాస్త్రపరిశోధకులు వ్రా చున్నారు. ద్రుతమును గూర్చి రామస్వామి అయ్యరుగారు సిద్ధాంతీక చిన విషయము లివి:—

(1) గ్రాంథికాంధ్రమునఁ గన్పడు ద్రుతసహితప్రత్యయములకు జాత్యప్రత్యయము లితరద్రావిడభాషలలోఁ గలవు. తెలుఁగుభాష ని (1) భూతార్థక ప్రథమపురుషైకవచన మగు- ఎన్; (2) తద్ధర్మా ర్థక ప్రథమపురుషైకవచనమునఁ గల- ఎడున్- ఎడిన్; (3) ఆశీరా ర్థక మగు- ఎడున్ (4) ఆనంతర్యార్థక మగు- డున్ ప్రత్యయములఁ లినవి తమిళకన్నడముల లేవు.

Vol' XXIII-Parts 2 & 3, Vol. XXIV-Parts 1 & 2).

(2) ద్రుతనకార మొక్కొక్కచోట నాంధ్రభాషయొక్క వ్యక్తిత్వ
మును (individuality) నిరూపించుచున్నను జాలవఱకు దమి
కన్నడప్రత్యయముల మార్పుగాఁ గన్పడుచున్నది. కొన్నిస్థలముల సమ
చ్చయనకార మితరప్రత్యయములఁ జేరి సముచ్చయార్థమును వదలినది
(ఉదా:- కొఱకున్, శత్రర్థక చున్ ప్రత్యయము.)

(3) ద్రుతనకారము ప్రథమమున హలంతరూపమై(న్)యిటీవ
నజంతమయినది.

(4) ద్రుతసంధినియమములు ద్రావిడభాష లన్నిటిలోవలఁ గన్ప
భాషాశాస్త్రనియమముల (philological principles) ననుస
చియే యున్నవి.

(5) గ్రాంథికాంధ్రమున ద్రుతస్వభావము స్పష్టముగఁ గన్ప
చున్నది. కాని వ్యావహారికమునఁ జాలభాగము విడువఁబడినది. కొన్ని
తావుల గ్రాంథికద్రుతస్వరూప మింకను స్మరణకు వచ్చుచున్నది. (ఉదా
రావక్కఱలేదు. ఆరంభించినాఁడు, రాఁగానే, చెయ్యనేల ... ...).

ఈవ్యాసమునఁ దమిళకర్ణాట భాషల నేయేప్రత్యయము లా
మున ద్రుతము వచ్చుతావులఁ గన్పడుచున్నవో, విపులముగఁ జర్చింప
బడినది. తమిళమళయాళకన్నడముల ల, న, ర, య, ళ, ణ, లు హ
తములుగ నుపయోగింపఁబడును. కాని ద్రుతనకారమే యాంధ్రము
హలంత మనవగును. విశేషవిధిచేఁ గొన్నిస్థలముల ర ల లు హలంత
లుగఁ బ్రయోగములు గలవు. (వనముల్, వారల్ ...) కాని వ్యాస
లో క్రిందివిషయములఁ గమనింపవలసియున్నది.

(1) ఊరన్- కాలన్- కంటన్ ... (పు. 5) యివి ఔపవిభ
క్రియలు గావు. ఔపవిభక్తికప్రత్యయసహిత నామవాచకము
దగును.

(2) తృతీయార్థమున మెయన్, మయన్, మెయ్యన్ కుఁ బ
(పు. 2, 10)- మైన్, మెయిన్ అనిమాత్రమే యుండవలయును.

(3) అనియెను మొదలగువానిలోని ఇ ప్రత్యయము భూతార్థద్యోతక మగు ప్రత్యయమా యని వీరు సందేహించిరి. (పు. 12). అని, కొట్టి, చంపి మున్నగు క్త్వార్థకములయందలి యికారము భూతార్థమునే సూచించుచున్నది. అట్టి ఇకార మితరద్రావిడభాషలందును గలదు. (Caldwell, P. 502, 503, 505). కాని యది ప్రథమమున నొకవేళ సముచ్చయమై ధాతువును, భూతార్థప్రత్యయమును గలుపుటకై ప్రయోగింపఁబడి యుండవచ్చు నని కాల్డ్వెలుగా రూహించుచున్నారు.

(4) షష్ఠీప్రత్యయ మగు 'లో' తమిళమున 'ఉళ్లమ్' నుండి వచ్చినదని కలదు. (పు. 10). కన్నడ (ఓల్) తమిళ (ఉళ్) ప్రత్యయముల వర్ణవ్యత్యయముల (metathesis) చే నిది వచ్చియుండునా ?

(5) వ్యాసాదిని ద్రుతము లోపించు తావులు పేర్కొనఁబడినవి. సమాసమునందును, అవసానమునందును ద్రుతమునకు లోపము గలుగు నని కూడ నెఱుంగునది. (ఉదా: వాడువచ్చెన్- వాడువచ్చె- ఎల్లయర్థములు......).

ఒక్కొకచోట ద్రుతముపై నకారము కూడఁ గనఁబడుచున్నది. (ఉదా. అదియునున్గాక).

ద్రుతము కొన్ని చోటులఁ బూర్ణానుస్వారముగను, మఱి కొన్ని స్థలముల నర్ధానుస్వారముగను మాఱుచున్నయది. ఒకచో సంశ్లేషము, గజడదబాదేశమును గలుగుచున్నది. తమిళాది భాషల ఉమ్ మున్నగు ప్రత్యయములు పరంబగుచోటుల నాంధ్రమున ద్రుతము వచ్చుచున్నది. అర్ధానుస్వారమనునది ప్రథమమున వర్గానునాసికాక్షరమై యుండు నని ము సరళాదేశము తమిళకన్నడభాషలయందుఁ గూడ నచ్చటచ్చటఁ గల దనియు, నాంధ్రమున ద్రుతముమీఁది పరుషము లెప్పుడును సరళము లగుచున్నవనియు వీరు వ్రాసియున్నారు. ఇంకను బెక్కువిషయములు వివరింపఁబడినవి. భాషాశాస్త్రసామ్యము నెఱుంగఁగోరు ప్రతియాంధ్రుఁడు వీరివ్యాసములఁ జదివి యందలిసారమును గ్రహింపవలసియున్నది.

గ్రంథస్వీకారము.

౧. శ్రీరామబాల్యము—ఐదంకముల స్వతంత్రనాటకము. ఒంగో
నివాసులు శ్రీమాన్ ఆదూరి వెంకటరంగస్వామి అయ్యంగారురచించిన
గుంటూరు పి. వి. రమణయ్య అండు సన్ వారిచేఁ బ్రకటింపఁబడిన
కథ, దశరథుఁడు వేఁటపోయి మునిబాలకుని వధించుటమొదలు శ్రీ
మవివాహానంతరము పరశురామభంగమువఱకుఁ గల రామబాల్యచ
త్రతో నిండినది. కథాకల్పనము నుచితముగ నున్నది. భాషనిర్దుష్టమ
అల్లికజటిలమైనది, యింపైనది. మచ్చుపద్యములు—

చ. చిఱుతలు తల్లిచాటుల వసించెడికూనలు, కేళి కెన్నఁడో
 శరముల దాల్చి రాక్షసులజాడ లెఱుంగరు రాత్రులెల్ల ని
 ద్దురగొనువారు రాత్రిచరదోర్బలముం సహియింతు రొక్కొ బి
 రరసి యనుజ్ఞనిచ్చిన రయంబునఁ గాచెద నేన యాగముం. 3

శరములఁదాల్చి అనుటకంటె శరములఁగొండ్రు అనుట ల
నేమో యనుకొందుము.

చ. జడికిని నెండ కోర్చి హిమశైలమునందున వాయుభోక్తనై
 కడిఁదితపంబున న్దనకగద్భునిచే వరమంది వేల్పులం
 గడగడలాడఁ జేసి కరకంఠమహానగ మెత్తినట్టి నా
 పిడికిటి వ్రేటుచే శిరముఁ బిండిచెునర్చెదఁ గాచుకొమ్మికన్. ౪

దీనివెల రు 0-12-0. కావలసినవారు కవిగారికి శ్రీరామా
భవనము, కోర్టువీథి. ఒంగోలు-గాని, పి. వి. రమణయ్య అండ్ స
వారికి గుంటూరు గాని వ్రాయఁదగును.

౨. బ్రహ్మోత్తరఖండము—(వచనకావ్యము) శ్రీశైవగ్రంథ
డలి ద్వితీయగ్రంథము. రాజమహేంద్రవరములో వెలువడినది. వి.
నాథముగారు కర్త. శ్రీ కాళహస్తి తమ్మయ్యదేవరగారు శ్రీశైవగ్ర
మండలిపక్షమునఁ బ్రకాశకులు. పూర్వకవి యగు శ్రీధరమల్లె

కటరామకవికృతపద్యకావ్యము ను బట్టి రచింపఁబడినవచనము. "ఎల్లరు సులభముగఁ జదువుకొని గ్రహింపఁదగిన పురాణములు ప్రబంధములు ఇక్కాలమున నెల్లరకును దుర్గ్రాహ్యంబు లై నామమాత్రావశిష్టంబు లై యుండెను. మతజ్ఞానవైరాగ్యోపదేశములు పురాణమూలమునఁ బ్రబోధింపవలయునను పురాణపురుషోద్దేశములు కాలవైపరీత్యంబున నివ్విధముగఁ బరిణమించె"నను విచారమునఁ బురాణాదు లరముచేసికొనఁజాలని వారికై యీవచనము రచియింపఁబడినయది. ఉద్దేశము చక్కనిది. భాషయెంతయు సలక్షణముగ నున్నది. రచన చక్కగనున్నది. సంస్కృతాంధ్రపదసమత్వమున నాతికఠినరీతి నలరారుచున్నది. శైవులేకాదు, భాషాభిమానులెల్లరు నాదరించి చదువవలసినగ్రంథము. వెల రు. 1. నైజాంరాష్ట్రాంధ్రుల సౌకర్యమునకై సికింద్రాబాదు బుక్కుడిపోలో కొండా శంకరయ్యగారియొద్ద నీపుస్తకము లుంపఁబడినవి. తక్కినవారికి రాజమహేంద్రవరములో దొరకును.

3. శ్రీ విద్యార్థికల్పతరువు—రాజమహేంద్రవరము టౌన్ మిడిల్ స్కూలు తెనుఁగుపండితులగు బ్ర. ముసునూరి వేంకటశాస్త్రిగారుకూర్చిన నిఘంటువు. వెల రు 1-8-0. ఇందు సాంకేతికపదములు, నానార్థములు, పర్యాయపదములు, వ్యుత్పత్త్యర్థములు, జంటపదములు, ప్రకృతివికృతులును దెలుపఁబడినయవి. ఇది ప్రవేశపరీక్షావిద్యార్థులకే కా దితరులకు నత్యంతోపకారముం జేయఁగలదు. వ్యాకరణసంగ్రహము, ఛందఃపరిచ్ఛేదము, ఉపమేయోపమానము, శకటరేఫవిభాగము మున్నగు ననేక ముఖ్యవిషయములు విద్యార్థికిఁ గరతలామలకముగఁ దెలియును. ఇందు సాధారణముగా నే విషయము కావలసి వచ్చినను దెలిసికొనుటకు సాధనము లున్నయవి. వేంకటశాస్త్రిగారు శ్రమపడి లోకమునకుఁ జేసిన యుపకారమునకుఁ బ్రత్యుపకార మాంధ్రులు చేయవలసినది, యేతత్కల్పతరువును వారికిఁ గల్పతరువునుగాఁ జేయుటయే. అత్యల్పకాలములో నిట్టి యుపయోగగ్రంథమును సమకూర్చుట కష్టమే గాని విద్యార్థుల కష్టమును తగ్గించినారు గావున వారిని బ్రశంసింపఁ దగును. ఇది కవిగారి యొద్దనే దొరకును.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు.

ఆంధ్ర సాహిత్యపరిషత్సభ.

శ్రీ పిఠాపురము మహారాజావారగు శ్రీ రావు వేంకట కుమా
మహీపతి సూర్యరావు బహదరువారి ధనసహాయమున, ఆంధ్రసాహి
పరిషత్తువారు రచియింపించి ప్రకటించిన శ్రీ సూర్యరాయాంధ్రనిఘ
టువు ప్రథమసంపుటమును శ్రీ మహారాజావారికి సమర్పించుటకై ది
ఏప్రిల్ 1936 సంవత్సరము ఆదివారము సాయంకాలము 4 గంటలకు
చెన్నపట్టణము, మైలాపూరులో రానెడీ భవనమున సభ కావింపఁబడిన
అడ్వొకేటు జనరల్ సర్. అల్లాడి కృష్ణస్వామయ్యగారు సభ క
నాధిపత్యమును వహించిరి.

శ్రీ పిఠాపురము మహారాజావారు, శ్రీ యువ మహారాజావారి
సర్. యస్. రాధాకృష్ణన్‌గారు, సర్. వేపా రామేశముగారు, ముత్తయ
మొదలియార్ సి. ఐ. ఇ. గారు, టి. ఆర్. వెంకటరామశాస్త్రియా
సి. ఐ. ఇ. గారు, డాక్టర్ యస్. కృష్ణస్వామయ్యగారు, గంటి లక్ష్మ
గారు, పప్పు సోమసుందరముగారు, కాశీనాథుని నాగేశ్వరరావు పం
లుగారు, వింజమూరి గోవిందరాజాచార్యులుగారు, బండి శ్రీహరిరా
నాయుఁడుగారు, మంత్రిప్రెగడ నరసింహారావు పంతులుగారు, చా
నాగేశ్వరరావుగారు, చల్లా జగన్నాథముగారు, జొన్నలగడ్డ సత్యనా
యణమూర్తిగారు, కస్తూరి శేషగిరిరావుగారు, నేత్రకంటి శ్రీనివాస కో
టిరావు పంతులుగారు, దాసు త్రివిక్రమరావుగారు, జి. వి. శ్రీనివా
రావుగారు, అల్లాడి సుబ్రహ్మణ్యముగారు, కాశీ కృష్ణాచార్యులుగా
పురాణం సూర్యనారాయణ తీర్థులుగారు, శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగా
కోరాడ రామకృష్ణయ్యగారు, డాక్టరు యన్. వేంకటరమణగారు, మ
పల్లి సోమశేఖరశర్మగారు, గన్నవరము సుబ్బరామయ్యగారు, గరిమె
సత్యగోదావరిశర్మగారు, ఓలేటి వేంకటరామశాస్త్రిగారు, డాక్టరు పి.
సుబ్బారావుగారు, ఎనమండ్ర సూర్యనారాయణగారు, దువ్వూరి రా

రెడ్డిగారు, శిరోభూషణము వేంకటరంగాచార్యులుగారు, యం. రామానుజరావు నాయఁడుగారు, బులుసు వెంకటరమణయ్యగారు, విద్వాన్ ర్మగంపిళ్లెగారు, యం. యస్. రామచంద్రరావుగారు, యం. కృష్ణారావుగారు, త్రిపాసూరి వేంకటరావుగారు, ఉప్పులూరి కాళిదాసుగారు, పుండలీక వేంకటరత్నము పంతులుగారు, పెనుమెత్స సత్యనారాయణ రాజుగారు, సాధు వరదరాజు పంతులుగారు, సమర్థి రామానుజంసెట్టి గారు, సి. హెచ్. రాఘవరావుగారు మున్నగు ననేకులు న్యాయవాదులు సంపన్నగృహస్థులు, నధికారులు, భాషాభిమానులును, విద్వాన్ ంచనపల్లి కనకమ్మగారు, విద్యాసుందరి బెంగుళూరి నాగరత్నముగారు మొదలగు విదుషీమణులు, సభ నలంకరించిరి.

తొలుత కాశీ కృష్ణాచార్యులుగారు, ఓలేటి వేంకటరామశాస్త్రులుగారును దైవప్రార్థనము గావించిరి. పిదప సభకు రాజాలమైతిమని కట్టమంచి రామలింగారెడ్డిగారు, పెద్దాడ రామస్వామిగారు, వడ్డాది సుబ్బరాయఁడుగారు, జనమంచి శేషాద్రిశర్మగారు, దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు ంపిన లేఖలు చదువఁబడినవి. వడ్డాది సుబ్బారాయఁడుగారును, దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారును బంపిన పద్యములు చదువఁబడినవి.

అంతట శ్రీజయంతి రామయ్యపంతులుగారు తమకృషిని గూర్చి యి ట్లుపన్యసించిరి.

— శ్రీజయంతి రామయ్యపంతులుగారి యుపన్యాసము. —

అధ్యక్షమహాశయా! మహారాజ! సభ్యులారా!

తెలుఁగుభాషను, వాఙ్మయమును అభివృద్ధి నొందించుటయు, విషయమునఁ బరిశ్రమచేయువారలకుఁ బ్రోత్సాహ మొసంగుటయు" ప్రయోజనములుగా నాంధ్రసాహిత్యపరిష త్తీచెన్నపురియందు ఆ 1911 సంవత్సరమందుఁ బ్రతిష్ఠింపఁబడినది. ఏతత్పరిషత్ప్రయోజనముల నెఱవేర్చు మార్గములలో "తెలుఁగుభాషలోని పదములకు వ్యుత్పత్తి మొదలగువానిని నిరూపించుచు లక్ష్యసహితముగ నర్థమును వివరించు సర్వంకషమగు నిఘంటు వొకటి రచించి ప్రకటించుట" ప్రథమమార్గముగా నిరూపింపఁబడినది.

ఇట్లు నిరూపింపఁబడిన వెనువెంటనే శ్రీ పీఠికాపురవరాధీశ్వ లగు మహారాజా శ్రీరావు వేంకట కుమారమహీపతి సూర్యారా బహద్దరుగారు మాతృభాషాభిమానమును బురస్కరించుకొని నిఘంటునిర ణమునకుఁ గావలసిన ధన మంతయుఁ దామె యిచ్చెద మని ప్రతిజ్ఞ చే యా ప్రకారము నడపుచున్నారు. శ్రీవారి యౌదార్య మనన్యాదృ మని వేఱ చెప్పనక్కఱలేదు గదా! ఇది జరిగిన యచిరకాలమున మదరాసు దొరతనమువారు తెలుఁగు నిఘంటువునకై రు 20,000 వ్యయపెట్టుదుమని తమ Budget లోఁ బ్రకటించిరి. అది తెలిసి మహ రాజావారు నాతో "నిఘంటువునకుఁ గావలసిన ధన మంతయు నే యిచ్చెద నని చెప్పియుంటిని గదా! వే ఱొకరిసొమ్ము దానిలోఁ గలి నేల? ఆసొమ్ము వచ్చినయెడల మఱియొక కార్యముక్రింద వినియో పఱుపరాదా?" అని సెలవిచ్చిరి. దొరతనమువా రేకారణముచేత మీయఁదలఁచిరో తెలియదనియు, పరిషత్తువా రడుగ లేదనియు, ఆసొ నిఘంటువునకై వినియోగింపఁబడ దనియు నేను బదులు చెప్పితిని. పిద గొలఁదిదినములకే యూరోపు మహాసంగ్రామ మారంభమయ్యెను. దొ తనమువా రాధనము నిచ్చెద మని చెప్పలేదు. మే మడుగను లేదు. నిఘ టువు నిర్మాణవిషయమై మహారాజావారికిఁ గల యభినివేశమును సూ చుటకై యీచిన్న విషయము నుదాహరించినాఁడను.

అటుపిమ్మట నిఘంటువును రచియింపవలసిన పద్ధతిని గూర్చి నొక వ్యాసమును గూర్చి యది తెలుఁగునను ఇంగ్లీషునను బ్రకటింపఁ బలువురు పండితులు తమ యభిప్రాయముల నంపిరి. ఆంగ్లేయ భా నిఘంటువులను, అందులోను ముఖ్యముగా Oxford Diction of English language అను నుత్తమ నిఘంటువును, ఆదర్శమ నుంచుకొని నే నావ్యాసమును గూర్చినాఁడను. పలువురు పండిత మొత్తముమీఁద నామార్గము నామోదించిరి.

మఱికొంత కాలమునకు నీ చెన్నపురమందే యాంధ్రసాహిత్య కార్యస్థానమందు నిఘంటునిర్మాణకార్య మారంభమైనది. దానికి, క పూర్ణ వేదము వేంకటరాయశాస్త్రులుగారు సంపాదకులుగా నియు

డిరి. సంస్కృతశబ్దముల నుద్ధరించి వ్రాయుటకు శ్రీమాన్ తంజనగరము తేవప్పెరుమాళ్లయ్యగారు నియమితులైరి. ఓ. సి. దొరసామయ్యగారు సంపాదకులకు సహాయులుగా నేర్పాటయిరి.

ఈరీతిని గొంతకాలము పని జరిగిన పిమ్మట, అనఁగా 1917 వ సంవత్సరము సెప్టెంబరు నెలలో నిఘంటుకార్యము తృప్తికరముగా జరుగుచుండట్లు తమకుఁ దెలిసిన దనియు నికముం దావని పిఠాపురములోఁ గాని కాకినాడలోఁ గాని కార్యస్థాన ముంచి తాము చేయించెదమనియు, నందుకుఁ బరిషత్తువా రంగీకరింపవలయు ననియును శ్రీ మహారాజావారు జాబు వ్రాసిరి. పరిషత్తువా రందుల కంగీకరించిరి. నిఘంటు కార్యస్థానము పిఠాపురములో 1918 వ సంవత్సరములో-అనఁగా, కాళయుక్తి సంవత్సరారంభమునఁ బ్రతిష్ఠింపఁబడినది. తేవప్పెరుమాళ్లయ్యగారు పిఠాపురము వచ్చిరి కాని వేదము వేంకటరాయశాస్త్రులుగారు వచ్చుట కంగీకరింపలేదు. వేఱొక సంపాదకుని నియమింపవలసి యుండెను. నే నంతకుఁ బూర్వము కొలఁదికాలమునందె రాజకీయోద్యోగమునుండి విరమించి యుండుటచేతఁ గాఁబోలు నిఘంటుసంపాదకత్వము వహించి కార్యనిర్వహణము చేయవలయునని మహారాజావారు నాకొకజాబు వ్రాసిరి. ఇట్టి జాబువచ్చునని నేనెన్నఁడునుదలఁచియుండలేదు. తలవని తలంపుగాఁ బైఁబడనున్న యీ కార్యభారము భరింపఁజాలనను భీతి పొడమినది. ఈభారమును దప్పించుకొనుటకు వేఱొక సంపాదకుని శ్రీవారికిఁ గనఁబఱచుట తప్ప నుపాయాంతరము కనఁబడలేదు. కార్యము నిర్వహించుటకు సమర్థులైన వారును, పిఠాపురములో నివాసముగా నుండుట కిష్టపడువారును నాకెవ్వరు నప్పుడు స్ఫురింపలేదు. ఉపాయాంతరమును సూచింపకయే దీను దప్పించుకొన్నచోఁ గార్యభంగమగు నని తోఁచినది. ఇంతధన మిచ్చి పుచ్చుకొమ్మనెడు దాత యుండఁగా దానిని బ్రతిగ్రహింపక పోవుట "సిరిరా మోఁకా లొడ్డినభంగి" నుండు నని భీతికలిగినది. ఇప్పుడే పూనుకొననిచో నికముం దీపని సాధ్యమగునో కాదో! కావున సర్వవిధములఁ గార్యారంభము చేయుటయే కార్యముగాఁ గనఁబడినది. నాశక్తిసామర్థ్యములు తలంచుకొన్నప్పుడు "స్పృహాకీ వాదములేల లేనె యితరుల్ నీలీల

కుంబాత్రముల్' అను విష్ణుచిత్తునివాక్యము స్ఫురించి సంకోచింప చ
డఁగా నా విష్ణుచిత్తునకే మహావిష్ణువు ప్రసాదించిన—

"నీ యిచ్ఛయె యిస్సక పో
వోయి మునిప్రవర నిన్ను నొప్పింతురు భూ
నాయకుసభ నింకులకై
నీయత్నము వలన దవల నే నున్నాఁడన్".

అను ప్రత్యుత్తరము కూడ మదికిఁ దట్టి కొంతధైర్యము గలుగ
జేసినది. ఆంధ్రభారతియే మహారాజావారిముఖమున నన్నీకార్యమునకు
బురికొల్పుచున్నదనియు నాభారతియే నన్ను నిమిత్తమాత్రముగా న
చుకొని కార్యము నిర్వహించుకొను ననియుఁ, బండిత సహాయము
గార్యము సాధ్యము కాకపోవదనియు, దృఢసంకల్పమున్నచోఁ గ్రియ
సిద్ధి తప్పక తనంతటఁ దానే వచ్చునను నార్యోక్తి సత్యము కాకపో
యు నమ్మి యాంధ్రభారతీసేవయే పరమధనముగా గ్రహించి తమసెల
ప్రకారము చేసెదనని మహారాజావారికిఁ బ్రత్యుత్తరము వ్రాసినాఁడన

పనిలోఁ బ్రవేశించి చెన్నపట్టణములోఁ బనియొంతవఱకు జరిగినది
చూతమని యక్కడనుండి వచ్చిన కాగితములు పరిశీలింపఁగా సంస్కృ
తపదములవిషయమై జరిగిన పనితప్పఁ దక్కిన పని యంతయు మొద
నుండియుఁ జేయవలసినట్లుగఁ గనఁబడినది. ప్రమాణములుగా గ్రహిం
న గ్రంథము లన్నియుఁ బండితులకుఁ బంచిపెట్టి యందుఁ గల తత్సమే
రశబ్దముల నొక్కొకటి నొక్కొక్క కాగితపుముక్కమీఁద వ్రాయి
యాముక్కమీఁదనే యాపదమున కాసందర్భమునఁ గలయర్థము
సంగ్రహముగాఁ బ్రమాణవాక్యములను వ్రాయించితిమి. ఇట్లు వ్రా
యుట యైనపిదప నొక్కొక్కపదమునకు సంబంధించిన కాకితపుముక్కల
యు నొక్కొక్కగుదిగాఁ గూర్చి పిదప నాగుదు లన్నియు నక్షరక్రమము
నేర్పాటుచేసి యనంతర మాయర్థాదులను బరిశీలించి సిద్ధాంతీకరించ
యైనది. ఈవిధాన మంతయు నిఘంటు పీఠికలో వివరింపఁ బడినది.
నుదాహరించిన పని యంతయుఁ దత్సమేతరపదములవిషయమైనదే.

తత్సమశబ్దముల విధానము వేఱు. ఆప్టే (Apte) సంస్కృ
తాంగ్లేయ నిఘంటువులోని పదజాల మధికముగా నున్నట్లు తోఁచి యా
పదములను, వానికి నిఘంటువునందుఁ జూపఁబడినయర్థములకుఁ దెనుఁగు
ను వ్రాసినఁ జాలునని తొలుత నెంచితిమి. కాని, కొన్నిదినములు పనిజరిగిన
పిదప "ఆప్టే"లోని యర్థములు కొన్ని సరిగా లేనట్లు కనఁబడినది. అంతటి
నుండి యితర సంస్కృతనిఘంటువులను బట్టియు నావశ్యక మయినప్పుడు
కావ్యాది మూలగ్రంథములను బట్టియుఁ గూడ నర్థముల సిద్ధాంతపఱుప
వలసివచ్చినది. ఈవిషయముగూడ నిఘంటు పీఠికలో వివరింపఁబడినది.

ఈ ప్రకారము పాటుపడి యజాదిపదజాలము గల 1000 పుటల
ప్రథమ సంపుటమును నేఁటికిఁ బ్రకటింపఁ గంటిమి. మిగిలిన సంపుటముల
నచిరకాలమందే ప్రకటించు యత్నములు జరుగుచున్నవి. ప్రతి సంపుట
మునకుఁ నీమొకటి సంపుటమునకుఁ బట్టినంత కాలము పట్టు ననుకొన
నక్కఱలేదు. వానికిఁ గావలసిన శబ్దాది సాధన సామగ్రి సిద్ధముగ నుండు
టచేత నింతకాల మావశ్యకము కాదు. సంస్కృతపదవిమర్శనము చాల
వఱకు ముగిసినది. ముఖ్యముగా నచ్చతెనుఁగుపదముల విమర్శనమే
ముందుఁగావలసియున్నది.

ఇంతవఱకుఁ బూర్తియైనగ్రంథము ప్రకటించుచున్నారము. అంది
గుణదోషముల విచారము సహృదయ విద్వదధీనము.

"ప్రకటిత మగుదాఁకనె కృతి కర్తధనము
పిదప నద్ది సారవిదులధనము
కన్నె యైనకాంత కన్నవారల సొమ్ము
పెండ్లియైనపిదపఁ బ్రియుని సొమ్ము."

తద్జ్ఞులు సమబుద్ధితోఁ జేయు నిర్ణయము శిరసావహింపఁ దగిన
ది యగునుగదా !

అర్థములు, వివరణములు మొదలగునవి తెనుఁగులో నుండవల
యునా లేక యాంగ్లేయభాషలో నుండవలయునా యను విషయమును
విమర్శించి తెనుఁగులోనే యుండవలయు నని పరిషత్తువారు నిర్ణయించి
రి. ఈవిషయము లాంగ్లభాషలోనున్నచో ద్రావిడభాషలకుఁ గల పరస్ప

ర సంబంధమును నిర్ణయింప యత్నించుచున్నట్టియు, నాంధ్రభాషాప్రవేశ మంతగా లేనట్టియు విద్వాంసుల కుపయోగముగా నుండవచ్చును, గాని, యాంగ్లభాషాపరిచయములేని తెలుఁగువారల కెంతమాత్రమునుపయోగింపదు. ఆంధ్రులు రచించు నాంధ్రభాషానిఘంటు వాంధ్రులకుఁ బనికిరాకున్నచో నది తనకుమాలినధర్మ మగును. భాషాతత్త్వపరిశోధకులు తెనుఁగుశబ్దముల యర్థాదులఁ జక్కగాఁ దెలిసికొనఁ గోరినచో వారు ముందుగాఁ దెలుఁగుభాషను గొంతవఱకైన నభ్యసింపవలయును. అట్లు కానియెడల శబ్దార్థముల సాధించుటకై గ్రంథములనుండి యుదాహరింపఁబడు వాక్యములభావము వారి కెట్లు బోధ పడఁగలదు? ఈ హేతువుల నన్నింటినిబట్టి యీ నిఘంటువు తెనుఁగునందే యుండవలయు నని పరిషత్తువారు నిర్ణయించిరి.

ఈనిఘంటునిర్మాణ కార్యనిర్వహణమునకు నాకు సహాయులై యత్యంతశ్రద్ధతోఁ బనిచేసి నామాట దక్కించినట్టియుఁ దక్కించుచున్నట్టియుఁ బండితుల నామముల నీక్రింద నుదాహరించుచున్నాఁడను.

1. తంజనగరము తేవప్పెరుమాళ్లయ్యగారు
2. పురాణపండ మల్లయ్యశాస్త్రులుగారు
3. పేరి వేరయ్యశాస్త్రులుఁగారు
4. శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రులుగారు
5. శ్రీపాద పాపయ్యశాస్త్రులుగారు
6. కూచి నరసింహముగారు, బి. ఎ.
7. చర్ల నారాయణశాస్త్రులుగారు
8. పిసుపాటి చిదంబరశాస్త్రులుగారు
9. వెంపరాల సూర్యనారాయణశాస్త్రులుగారు
10. దర్భా సర్వేశ్వరశాస్త్రులుగారు

మొదటి ముగ్గురును సర్వేశ్వరశాస్త్రులుగారును గేవలము సంస్కృతపదముల పని చేసిరి. కూచి నరసింహముగారు కేవల మాచ్ఛికపదముల పనిచేయుచున్నారు. మిగిలినవారు సమయానుకూలముగా రెండు పనులును జేసిరి. తేవప్పెరుమాళ్లయ్యగారు, మల్లయ్యశాస్త్రులు

గారును దివంగతులైరి. పేరయ్యశాస్త్రులుగారును, లక్ష్మీపతిశాస్త్రులు గారును, పాపయ్యశాస్త్రులుగారును నిప్పుడీపనిలోనుండి విరమించినారు.

రావు సర్వజ్ఞసింగమహీపాలుని కాలమునాఁటికే వీరి వంశము లో సుప్రతిష్ఠితమై యున్న సరస్వతీపీఠము నేఁటివఱకును విరాజిల్లుచు న్నది. మహారాజా శ్రీ సూర్యారావు బహద్దరువారి యాంధ్రభాషాభి లాష యనన్యాదృశము. చదువఁదగిన తెలుఁగుపుస్తకములలో వీరు చదువనివి పెక్కు లున్నవని నేను దలంపను. వీరి పాండిత్యము చదువున కనుగుణముగానే యున్నది. కాని వీరికిఁ బాండిత్య మెంతయున్నదో దా నిని గుప్తముగా నుంచునేర్పును నంతయున్నది. సన్నిధానవర్తులకుఁ గాని యది పూర్తిగా గోచరింపదు. వీరి పెద్దకుమారుఁడు మా గంగాధర రామారావు బహద్దరుగారు పాండిత్యముతో సమానముగ లలిత కవితా శక్తికూడ నలవఱుచుకొనుచున్నారు. రెండవకుమారుఁడు సూర్యారావు బహద్దరుగారు తెలుఁగు లిపికి Type Writer ఒకటి నిర్మించినారు. ఇది యపూర్వసృష్టి. శ్రీవారికుటుంబము దినదినప్రవర్ధమానమై యాం ధ్రభాషామోషకు నిత్యాశ్రయమై యుండుఁగాత.

మ హా రా జా !

మీయాసతి ననుసరించి యీ కార్యమునకుఁ బూనుకొన్నప్పుడు నేను మీకు ఋణగ్రస్తుఁడ నైతిని. నాఁటినుండియు నప్పు పెరుఁగుచునే యున్నది. నేఁటికిదే మొదటి 'వాయిదా' సొమ్ము చెల్లింపఁగలిగితిని. శేష ము రెండుమూఁడు 'వాయిదా'లలో నేనే తీర్చెదను. నేను దీర్పలేకపో యినచో నాతరువాతివారు తీర్చెదరు. మీసొమ్మునకు భంగమురాదు.-"

ఇందులకు శ్రీ మహారాజుగారు ప్రత్యుత్తర మిచ్చుచు నిటులు చెప్పిరి.

— శ్రీ మహారాజాగారి ప్రత్యుత్తరము. —

"సభాధ్యక్షా ! సభ్యులారా !!

శ్రీయుత జయంతి రామయ్య పంతులుగారు నన్నుగుఱించి విశేషమైన వాత్సల్యాతిశయములతో వాక్రుచ్చిన వాక్యములకై వారికి నాకృతజ్ఞతాపూర్వక నమస్కృతులు. నేనీస్తుతికిఁ బాత్రుఁడను గానని సవిన

యముగ విన్నవించుచున్నాను. ఆంధ్ర భాషాభిలాష నాకొకింత కలద
యొప్పుకొనక తప్పదు. కాని మాతృభాషాభిలాష యున్నంత మా
మున నది యొక విశేషముగఁ జెప్పనొప్పదు. మఱియు నీయభిరు
మాకు వంశపరంపరగా వచ్చుచున్న దగుటచే నిందులో వింత యాశ
తయు లేదు.

ప్రాపంచికవ్యావహారికవిషయ మైన విచారమునుండి యించు
నేపైన మనస్సును దొలఁగించి చదువరుల నమందానందకందళితహృ
దయారవిందులఁ జేయుచు, మానవస్వభావము మొదలైన విషయము
ను వ్యక్తపఱచుచు, నుపనిషత్తు లాదిగాఁ గల యుత్తమ వేదాంతగ్ర
థములందలి సత్యముల విశదీకరించు పుస్తకము లనేకములు మన తెలు
గునఁగలవు. ఇట్టి సద్గ్రంథముల పఠన మకుంఠితముగ జరుగుటకై సమ
మైన నిఘంటు వుండుట యవసర మని తోఁచినది. ఇందులకై దైవదత్తమై
న ద్రవ్యము నొకింత వ్యయపఱచుట భావ్యముగాఁ దలంచి యీలాగున
గావించుచున్నాను. అత్యంతాదరమున నవలోకించు నుదారస్వభావు
కు గొప్పకార్యముగాఁ దోఁచవచ్చును గావునఁ బరమపూజ్యులైన మ
నకులనాఁటినుండి నేటివఱకు మాయందు మిత్త్రత్వముతో మెలఁగుచు
డిన మా రామయ్యగారికి నేఁజేయునది గోరంత యైనఁ గొండంతగాఁ దో
చుటసహజమే గదా?

నే నెంత వల దని విన్నవించినను వినక యీ యుద్గ్రంథమునకు
నాపేరు పెట్టి, నాకు గొప్పగౌరవమును గలిగించిరి. నా యెడల ని
య్యాదరముఁ జూపిన యాంధ్రసాహిత్యపరిషత్తువారికి నాకృతజ్ఞతా పు
ర్వక నమస్కార సహస్రము లర్పించుచున్నాను.

శ్రీ రామయ్యగారు చిరకాలమునుండి యీ గ్రంథమునకుఁ ప్ర
ధాన సంపాదకులుగా నున్నారు. మనమార్గములను మఱపక యితర
శభాషారీతులుగూడ బాగుగఁ బరిశీలించి నిఘంటునిర్మాణపద్ధతులు ని
రించియున్నారు. కడుంగడువృద్ధులును, అనారోగ్యవంతులు నయ్యు,
రీవిషయమున విశేషముగ శ్రమపడుట శ్లాఘనీయమైన యంశము.
కై వీరు వేతన మిసుమంతయైనఁ గైకొనుట లేదు. ఈపగిదిని భాషా

వ చేయుచున్న వీరు, నాయొక్కయు సాహిత్యపరిషత్తు యొక్కయు నాం
ధ్రలోకముయొక్కయుఁ గృతజ్ఞతకుఁ బాత్రు లగుచున్నారు. వీరి, కీశ్వరుఁ
డాయురారోగ్యైశ్వర్యము లొసంగుఁ గాతి!

ఈ నిఘంటురచనా కార్యనిర్వహణమునకు, ఆంధ్రలోకవిఖ్యాతు
లైన యుద్దండపండితుల సాహాయ్యభాగ్యము మాకు లభించుచున్నది.
ఇది యమూల్యమైన సంగతి యగుటకు సందియము లేదు.

ఈ కార్య మారంభించి విశేషకాల మైనదనియు విలంబ మైనదని
యుఁ గొంద అందురుగాక; కాని, యీనిఘంటు నిర్మాణము దుర్ఘటమై
నకార్యము. తేలికగాఁ దేలునది కాదు. ఇది సాధ్యమైనంతవఱకు సమ
గ్రముగను నిర్దుష్టముగను, నుండుట మాయుద్దేశము; కావున నాలస్య
మనివార్యమైనది. మాయుద్యమమునందలికష్టమును దయార్ద్రదృష్టితోఁ
దిలకించి, మమ్ము మన్నింపవలయునని మనవి చేయుచున్నాను.

ఇపు డీమొదటిసంపుటము సంపూర్ణమైనది. మిగిలిన భాగములు
కొలఁదికాలములోనే వెలువడఁగల వని నమ్ముచున్నాను. దైవము మా
యత్నమునకుఁ దోడుపడుఁ గాత!"

— అధ్యక్షులు. —

శ్రీ అల్లాడి కృష్ణస్వామయ్యగారు ప్రప్రథమమున నుపన్యసించుచు
సంస్కృతాంధ్రములయం దాఱితేరిన పండితవంశమునకుఁ దాము చేరిన
వారగుటచేత, నుద్దండులగు పండితు లనేకు లలంకరించిన నాఁటిసభయం
దుఁ దమకును స్థానముండవచ్చునని తమ మనస్సును తాముసంతృప్తిచేసి
కొంటిమనిరి. తెలుఁగు పండితులలో నగ్రగణ్యులలో నొకరైన స్వర్గీయ,
వేదము వేంకటరాయశాస్త్రిలవారీ నిఘంటునిర్మాణ విషయములో నాది
యందుఁ గొంత సంబంధము కలిగియుండి రనియు, నుభయభాషల యందు
ను వారికిఁగల ప్రజ్ఞావిశేషము లనుపమానము లనియు, మద్రాసు క్రైస్త
వ కళాశాలయందు వారియొద్దశిష్యులుగ విద్యనభ్యసించు భాగ్యము తమ
కబ్బెననియు శాస్త్రులవారు జీవమున్న నిఘంటువేయని చెప్పఁదగుననియు,
వారితరువాత సంస్కృతభాషయం దంతటి ప్రతిభగలవా రిప్పటిలో శ్రీ
కుప్పుస్వామిశాస్త్రిగా రనియును, వేంకటరాయశాస్త్రులువారు రచియిం

చిన యాంధ్రగ్రంథములు జగత్ప్రసిద్ధములే యనియుఁ బల్కిరి. తెలుఁగుభా షయందు తమకంతటి యభినివేశము లేకున్నను, ఆభాషయెడలఁ దమ కుండు శ్రద్ధ యత్యంతమైన దగుటచేతను, మీఁదుమిక్కిలి శ్రీ పీఠికాపు రాధీశ్వరులను భాషాపోషకులుగను, మహోదారులుగను, దావె ఱింగి యుండుటచేతను నాఁటిసభ కధ్యక్షత వహించుట కంగీకరించి మనిరి.

శ్రీనాథాది మహాకవులు రాజపోషణముననే వర్ధిల్లిరి. తెలుఁగు లో ననేకమైన యుత్తమ కృతులు ప్రభువులకంకిత మొనర్పఁబడి, ప్రభువుల యాదరణచే లోకమున వెలసియున్నవి. అట్టిరాజకుటుంబమునకుఁ జెందిన వారు పీఠికాపురాధీశ్వరులు. రాజులు, జమీందారులు మొదలైన పాలక జాతులు గాని, తదితర శ్రీమంతులు గాని తమతమ ధనము నిట్టి సద ద్యమములకుఁ, బ్రజాసేవకు వినియోగించునంతవఱకే వారి ధనసంపద లును సార్థకము లగును. శ్రీ పిఠాపురము మహారాజులవా రెన్నెన్నో దానధర్మములను గావించు చున్నారు. కాని లోకమున కవి యంతగా వెల్లడియగుట లేదు. శ్రీవారిది గుప్తదానము. నేఁటికిని 'దశరా' యుత్సవము లయందు నేఁటేఁట వారు పండితసత్కారము కావింతు రని విందును. ఇ విద్వత్సన్మానములవలననే పూర్వపు రాజు లెల్లరు వాఙ్మయపోషణము కావించిరి. వివిధ శాఖలయందును బ్రజాస్వామ్య సూత్రములకు ప్రాబల మేర్పడుటచేతను, తదితర బలవత్తర కారణములచేతను వర్తమానకా మునం దట్టిస్థితి మాఱిపోయినది. రాజులు, శ్రీమంతులును, మొదలై వారు తమ ద్రవ్యము నిట్టి సత్కార్యములకు వినియోగింపకుండు రేని త స్వప్రయోజనములకు ముప్పువాటిల్లునను విషయమును మఱవరా ఇంగ్లండు మొదలైన దేశములలోఁ బ్రభువులు, ధనాఢ్యులుఁ బ్రజో యోగకరములయిన కార్యములకుఁ దమ ద్రవ్యమును వినియోగించు విధ్యుక్త ధర్మముగాఁ బరిగణింతురు. ఈసందర్భములో పిఠాపురము మ రాజావా రాదర్శప్రాయు లనుట నిస్సంశయము. "దశరా" యుత్సవా ములందు, పండితపోషణము, విద్వత్సభలు మొదలైనవానిని నిర్వహించ యీయాంధ్రమునందలి ప్రభుసత్తములు, శ్రీమంతులు, తద్భిన్నులును స

్వతకళాసేవను జేయుదురు గాక యని కోరుచున్నాను. అట్లు జరుగని
ో ప్రభుత్వము లెన్ని మార్పులకు లోనైనను గాని ప్రయోజన మంత
ా నుండఁబోదు. సారస్వతము, కళలు, పరిశ్రమలు మొదలయినవాని
ుంను ప్రజాశ్రయముల నెంతవఱకు నెఱవేర్చునో యంతవఱకే ప్రభుత్వ
ు దేశాభ్యుదయకారక మగును. ఈరాష్ట్రమందున్న తక్కిన జమీందారు
ల్లరును, పిఠాపురాధీశ్వరుల యాదర్శము ననుసరింతు రని యాశించు
న్నాను" అనిరి.

సర్ వేపా రామేశం పంతులుగారు-వీరు మాటలాడుచు 1911 సం॥
ో నాంధ్రసాహిత్యపరిషత్సభ మదరాసులో నెలకొల్పఁబడుటయు,సభ్య
లోఁడామాసభకు,కోశాధిపతులుగానుండుటయు నాదిగ నీవలివృత్తాం
మును సంగ్రహముగ నెఱుకపఱిచిరి. పరిషత్తువారు, అతి ప్రయాసతోఁ
్రకటింపఁ జాలిన యీయాంధ్ర నిఘంటువు కేవలము తెలుఁగువారలకే
ాక సంస్కృతభాషావేత్తలందఱకును బ్రయోజనకారియగుట నిర్వివాద
నిరి. అందుల కుదాహరణములను గొన్నింటిని చూపిరి. ఒక్కొక పద
ునకుఁగల వివిధ ప్రయోగములును, వానియర్థ భేదము లెల్ల సప్రమా
ముగ నీనిఘంటువునందు సేకరింపఁబడిన వనియు నీనిఘంటువును రచిం
టకై సర్వభారము తలపై నిడుకొని యనల్పమైన భాషాసేవ చేసిన
జయంతి రామయ్య పంతులుగారు కేవలము పండితు లగుటయే గాక
ాషా తత్త్వవిశారదు లగుటయుఁ, బరిశోధకు లగుటయును, ఆంధ్రుల
ాగ్య మనియుఁ, గడచిన యెనిమిది శతాబ్దములనుండి యాంధ్రభాష
ందేపరిణామములకు లోనయ్యెనో శ్రీ రామయ్య పంతులుగారు తఱచి,
శీలించినవా రనియు, నట్టివారికార్యమునకుఁ గడంగుటయు, శ్రీ పిఠా
రము మహారాజావారీసంస్థకుఁ బోషకులుగ నుండుటయును నాంధ్ర
ష కదృష్టమనియుఁ బల్కిరి.

శ్రీమతి బెంగుళూరు నాగిరత్నముగారు సందర్భోచితముగ నిఘం
కావ్య నిర్మాణమును గూర్చియు, పిఠాపురము మహారాజులవారు కృతి
ుటను గుఱించియు సహజవాక్ప్రవృత్తి మెఱయునట్లుగా మాట
రి. నిఘంటుపుత్త్రిక దీర్ఘసుమంగళి యగుఁగాక యని యాశీర్వదించిరి.

కృతిభర్తయగు మహారాజులవారిని సూర్యునితోఁ బోల్చి, వారి దాతృత్వమును, సాహసౌదార్యములను సంస్తుతించిరి.

— ఉపసంహారవాక్యములు. —

శ్రీ అల్లాడి కృష్ణస్వామయ్యగారు కడపట మరల నాంగ్లముననే యుపన్యసించుచు, నిఘంటు రచన సులభముగా నిర్వహింపఁజాలిన కార్యము కాదనిరి.

భాష, వాఙ్మయము నెల్లప్పుడును వృద్ధియగుచు, వికాసమునందుచు, నుండునేగాని యొకస్థితిలోనే నిలిచిపోవు. భాషయొక్క సంప్రదాయమును, ప్రామాణ్యములను భేదించి, భాషను నీచస్థితికిఁ దెచ్చుటకుఁ బ్రయత్నించువారు కొందఱుందురు. భాషావికసనమునకుఁ బ్రతిబంధకము కలుగఁజేయు పూర్వాచారప్రియులు కొందఱుందురు. ఈ యుభయుల మధ్యమునను రెండతివాదములకుఁ జెందని మితవాద మార్గమును నిఘంటుకర్త లవలంబింపవలసియుండును. భాషయొక్క యభివృద్ధి నరికట్ట నెవ్వరితరము కాదనిరి. తెలుఁగునకును, సంస్కృతమునకును వైరుధ్య మెన్నఁడుగాని యేర్పడియుండుట లేదు. సంస్కృతాంధ్రముల కవినాభావసంబంధ మేర్పడియున్నది. అంతయేల? మొన్న మొన్నటివఱకు సంస్కృతభాషాభిజ్ఞతలేనివార లాంధ్రభాషయందు పండితు లనిపించుకొనఁజాల కుండిరి. మాతృభాష తక్కఁ దదితరభాష నభ్యసించి, యా భాషా సంప్రదాయమును స్వభాషయం దలవఱచుకొనినచో నయ్యది పరభాషకు దాసులగుట యనెడి వాదము తెలుఁగువారి కెన్నఁడు గాని నచ్చలేదు. ఆంగ్లభాష తన వ్యక్తిత్వమును బాపుకొనకుండఁగనే, తదితర ఐరోపియను భాషలలో ననేకపదములను దనలో నిముడ్చుకొనఁజాలినది. ఆపరిణామము భాషకు సహజమె.

సమగ్రమగు భాషానిఘంటువును రచియించుట సామాన్య విషయము కాదు. భాషాతత్త్వమును, భాషాసంప్రదాయమును, భాషయొక్క జాతీయతను, విశిష్టగుణముల నెల్ల నెఱింగియున్నవారే యీకార్యమునకు సమర్థులు. వాడుకలోనికివచ్చిన యాధునికమైన పదములను, ఈ నిఘంటువులోఁ జేర్చుటెంత యావశ్యకమో ప్రస్తుతము వాడుకలో లేన

ప్పటికిని నొకప్పుడు ప్రయోగింపఁబడుచుండెడి పదములనింక చేర్పుట
యు నంతటి యావశ్యకమే. వానివలన భాషాచరిత్ర తెలియఁగలదు.
భాష యనుదినము పరిణిలుచున్నట్టిది. ఈవిషయము పట్ల తెలుఁగుభాష మఱే
యేభాషకుఁ గాని తీసిపోదు.

నిఘంటువు త్వరగా రచింపఁబడకపోయెనే యనెడి భావము కొం
దఱకుండవచ్చును. ఇంతటి మహోత్కృష్టగ్రంథ మొక్క నాఁటిలో నయ్యె
డిది గాదు.

ఆక్స్ఫర్డు నిఘంటువును రచించుటకెందఱు సమర్థుల సాయము
తో, నెంతటి ధనసౌకర్యములతో ప్రొఫెసర్ మర్రేప్రభృతు లెంతకాలము
కష్టించిరో యందఱకుఁ దెలిసినవిషయమే. కావున- నిట్టిపనులకుఁ గొంత
కాలవిలంబనము సహజమే. ఈవిషయమై శ్రీ జయంతి రామయ్య పంతు
లుగారొనర్చిన కృషి ప్రశంసార్హము. ఉద్యోగములనుండి విరమించు
కొని, పెన్షనులను బుచ్చుకొని విశ్రాంతిఁబడయువా రెల్లరు వీరిని మార్గ
దర్శకులుగా గ్రహింపనగు ననిరి.

శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు:—అధ్యక్షులకు,
శ్రీ మహారాజావారికి, సభ్యవర్గమునకు వందనము లర్పించుచు నాఁడే
బొంబాయి నుండివచ్చి కాకతాళీయన్యాయముగ, తా మీసభ కేతెం
చితి మనియు, నీమహోత్సవమును పాల్గొనుటకుఁ దమ కవకాశము
కలుఁగఁజేసినందులకు సంతసించుచున్నార మనియును, సాహిత్యపరిషత్తు
ప్రారంభము చేసిననాఁటనుండి శ్రీ జయంతి రామయ్యపంతులుగారిని తా
మెఱింగియుంటి మనియు, నీనిఘంటురచనకై వారు పడుశ్రమ యంతయుఁ
దమ కెఱుకయేయనియుఁ బల్కిరి.

"దైవదత్తమైన ద్రవ్యమును ఇందులకై కొంతవ్యయపఱుప నెం
చితి" మని శ్రీ మహారాజుగా రనిరి. ద్రవ్యము వ్యయముచేయు టంద
ఱకును సాధ్యమే. దైవదత్తమైన బుద్ధిని వినియోగించుటమాత్రము చాల
గొప్పవిషయము. కావున నింతటి మహోత్కృష్టకార్యమునకుఁ బూని
కొనినందులకు పిఠాపురము మహారాజుగారికి మనమందఱమును ఋణప
డియున్నాము. వారొనర్చుచున్న సత్కార్యములనన్నింటిని, ఆంధ్రులందఱుఁ

గని, విని, యానందించుచునేయున్నారు. నిఘంటు వనతికాలములో ముగి యలేదని యాంధ్రదేశములోని పండితులు కొందఱు రేయుంబవళ్లు సేవ ములెన్నుట నేను విని యున్నాను. ఇంతటి గొప్పకార్యమును నిర్వహించు నప్పుడు, ఆకార్యమును సమర్థించుటయందలి కష్టము నిర్వాహకులకు మాత్రమే తెలియునుగాని యన్యు లంతసులభముగాఁ దెలిసికొనఁజాలరు.

వర్తమానకాలము పరివర్తనయుగము. భాష యొకస్థితిలో నిలుచు నట్టిదిగాదు. అట్టిస్థితిలో, కాలానుగుణమైన మార్పులను గమనించి యిట్టి యుద్గ్రంథ రచనకుఁ బూనుకొనవలెను. శ్రీ పీఠాపురము మహారాజుగా రట్టి యుత్తమకార్యమునకుఁ బూనుకొనియున్నారు. కావున నాంధ్రదేశ మంతటికృతజ్ఞమునను వారికి వందనము లర్పించుచున్నాను.

శ్రీ ఆల్లాడి కృష్ణస్వామయ్యగారు తమ ప్రతిభా సంపదచే నేమి, దా నధర్మములచే నేమి యాంధ్రుల కీర్తిని వెలయింపఁజేసినవారు, నేటిసభకధ్య క్షత వహించినందులకు వారికిని, సభ్యవర్గమునకును వందనములు" అని,

—పండితులపద్యములు—

శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రులుగారు రచించిన పద్యములు.

—: శ్రీ మహారాజావారినిగూర్చి :—

శ్లో. శ్రీరావు గంగాధరరామరాయ
మంగాంబికాగర్భసముద్భవోయమ్;
శ్రీ సూర్యరాయః సహ పుత్రపౌత్రైః
శతాయురారోగ్యసుఖాని విన్ద్యాత్.

గీ. ఆంధ్రసాహిత్యపరిషదధ్యక్ష, పీఠ
పురమహారాజ! సూర్యరాడ్వరగుణాఢ్య
నీకుభాషాభిమానంబు నిజము దెలుప,
గాఢగూఢాంధ్రపాండిత్య ఘనకుగాదె.

గీ. సంస్కృతశ్రుతపాండిత్యశాలి వీవు;
ఆంధ్రభారతమన్న నీకమృతరసము
నైషధావథసేవ నీనాల్కగోరు,
కృష్ణరాయప్రబంధంబు ప్రియము నీకు.

గీ. కవిచరిత్రంబు కృతినందు ఘనుఁడ వీవు,
రామయార్యుఁడుఁ బండితుల్ రచనసేయు
సూర్యరాయనిఘంటువు సూర్యరాయ,
స్వీకరింపుము పండితాశీస్సుతోడ.

గీ. నీవుపెట్టిన భిక్షయే నిపుణరచన,
శ్రీసరస్వతి దేవతా శ్రీప్రసాద
మయ్యె రుచిచూడు సరసపదార్థయుతము,
సూర్యరాయ నిఘంటువు సూర్యరాయ!

గీ. ఈప్రసాదంబు నెల్లరు నీప్రసాద
మున భుజింతురు పరిపూర్ణమోద మొంది
యవని నాంధ్రాక్షరం బున్నయంతదనుక,
ధాతృచైత్రంబు సితచతుర్దశియె మొదలు.

—: లోకమునుగూర్చి :—

చ. ఉచితపదార్థదాతలము నుత్తమకోశవిశేషసాధన
ప్రచితయశోవిశాలులము ప్రాజ్ఞజనోద్ధృతభావగర్భవాక్
ఖచితమహాప్రబంధులము గావున రాజులు మేము నొక్కటై
రచనముచేసి తెచ్చితిమి రాజనిఘంటువు రండు గైకొనన్.

— దైవప్రార్థనము. —

శతావధాని, ఓలేటి వేంకటరామశాస్త్రులుగారు.

ఉ. ఆదియు నంతముఁ దెలియనట్టి మహాద్భుతశక్తి వేదశా
స్త్రాదినిరూపణంబులకు నందనిరూపగుణక్రియాప్రభా
వాదులనొప్పు తేజము, మహామహిమాఢ్యము నిర్వికల్పని
ర్భేదనిరంజనాత్మకము విశ్వమయంబు భజింతునాత్మలోన్.

శా. శ్రీకల్యాణగుణాకరుం డయి జగత్క్షేమక్రియోద్యత్కృపా
లోకుండై నిజభక్తరక్షణసుశీలుండై యమేయప్రభా
వైకావాసముగా నుతింపఁబడు విశ్వేశుండు వాత్సల్యల
క్ష్మీకల్యం బగు చూడ్కిఁ గన్గొనుచు, నెమ్మిన్ మిమ్ము రక్షించుతన్.

గీ. ఆర్యలోకమునకు, నధ్యక్షునకు, మహా
రాజునకుఁ గుమారరత్నములకు
నఖిలసభ్యజనుల కాపరమేశ్వరుం
డీప్సితంబు లిచ్చి యేలుఁగాత.

— కవిశేఖర, వడ్డాది సుబ్బారాయఁడుగారు. —

సీ. బ్రాహ్మణు లింట సంభాషించు తెలుఁగు గ్రా
మ్యంబు నాఁ జన' దని యనెద రొకరు
'బాఁపల యింటిలోపలఁ దూఱినంతఁ గు
క్కనుగోపనం జన' దనెద రొకరు;
'స్వచ్ఛపూభాష నభ్యాసం బొనర్చుట
మనపిల్లలకుఁ గష్ట' మనెద రొకరు;
'శ్రమ మటంచును బ్రాలు సలిపి వండక వడ్లు
తినరు మానవు' లంచు ననెద రొకరు
బడుల నెట్లో వచ్చి పడె బల్మి గ్రామ్య; సా
హిత్యసమితి వాని కెడపె దాని;
గిడుగు రామమూర్తి నుడుగు నిల్వకపోయె;
నోగిఁ జయంతి రామయోక్తి గెల్చె.

ఉ. శ్రీనరసింహకృష్ణనృపశేఖరుఁ డేలెడునాళ్లనుండి కా
నీనసమాను భోజనిభునిన్ సభ నవ్విభుఁ జూడఁగన్నవ
ర్ణానను లెంతధన్యులో యటన్ వగ మాకిట మానె నిన్ గనన్;
మానిత రావు వేంకటకుమారమహీపతిసూర్యరాట్ప్రభూ.

సీ. గ్రామ్యసంపర్కదౌర్భాగ్య మాంధ్రమునకు
బహులఁ జేకుఱ నిష్టపడని సుమతి,
రాణ్మహేంద్రమున విభ్రాజితసౌధంబు
గట్టించి బడి కిచ్చినట్టి దాత,
కాకినాడను బీఠికాపురంబునఁ దన
కాలేజిహైస్కూలు గలవలంతి,

యనదబిడ్డలకు విద్యాబుద్ధు లబ్బఁగా
శరణాలయం బిడ్డ సదయహృదయుఁ
డాంధ్రసాహిత్యపరిషదధ్యక్షుఁ డాంధ్ర
కోశరచనాదిక ప్రేరకుండు రావు
వేంకట కుమార మహిపసూర్యాంకుఁ డెట్లు
కృష్ణరాయ ప్రశంస స్ఫురింపకుండు !

— దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు. —

క. చిరకాలవాంఛితం బిది,
నెఱవేఱెను నేఁటి కనుచు నిర్భరహర్ష
స్ఫీతమతు లైరి ప్రాజ్ఞులు
వరివస్యిత యయ్యె నాంధ్ర వాగ్దేవతయున్.

శా. సూర్యారాయధరాధినాయకయశస్తూర్యారవారంభమై
సూర్యాబ్జగ్రహతారకానికరవిస్ఫూర్తిన్ జిరస్థాయియై
సూర్యానందదమై కలార్థులకు నెచ్చోఁ గల్పకక్ష్మాజమై
సూర్యారాయనిఘంటు వాంధ్రజగతిన్ శోభిల్లెడుం గావుతన్.

క. జ్ఞానవయోవృద్ధుఁడు వి
ద్యానుతుఁడు "జయంతి రామ"యామాత్యునను
ధ్యానంబునఁ "బరిషత్తి" ది
పూని యితోధికయశంబు పొందునుగాతన్.

— పురాణము సూర్యనారాయణతీర్థులుగారు. —

అ ప్ప గిం త లు.

సీ. వావిళ్ల వేంకటేశ్వరప్రయత్నస్య
కారత్నజనికిఁ దాఁ బ్రేరకుండు,
అపరవిశ్వామిత్రుఁ డైన యీతీర్థు లే
బిడ్డపుట్టున కాదిబీజవస్తు,
తే. నాగరత్నాఖ్య మేనక యేముద్దుఁ
గొమిరెకుఁ బేరోసికొన్నతల్లి,

గోటేటి కనకరాజాటోప మడి యేకు
మారి వెల్వడఁజేయు మంత్రసాని
తే. గీ. కడఁగి రామయ్యపంతు లా కణ్వమౌని
దేనిఁ బెంచుచు వృద్ధిఁ బొందించు నట్టి
యాంధ్రపరిషచ్ఛకుంతల యనెడి కన్య
తనర మనుఁగాత మాచంద్రతారకమ్ము.
తే. గీ. రాధికాసాంత్వనపు మంచిప్రతియె యాది
బీజమై ముద్రణమ్మె గర్భీకృత మయి,
పెద్దగాలంబు లోలోనఁ బెరిఁగి పెరిఁగి
యాంధ్రపరిషత్తు మారిదై యవతరించె.
ఉ. మేము నిదానమై గుణసమృద్ధికిఁ బట్టగు నిట్టివట్టి శ్రీ
రామయపండితేంద్రుని కరమ్మునఁబడ్డది గాన నెట్టులో
ప్రేమను బెంచు చెంతయును బెద్దగఁ జేయుచుఁ గీర్తిఁ దెచ్చినాఁ
డామహనీయు నింకను శతాయుఃపేతుని జేయు మంబరో !

గీతమాలిక.
అల శకుంతల మున్ను దుష్యంతవిభుని
దయకు భాజన మయి సర్వదమనుఁ డైన
భరతుఁ గని; తనుఁ బుత్రికరణిఁ బెంచు
జనకుచేతను దగురీతి సంస్కృతుఁ డయి
పరఁగువానిని సభలోన భర్తచేతి
కప్పగించినయట్టులే యట్టిద యగు
నాంధ్రసాహిత్యపరిషత్సమాఖ్యసతియు
నట్టివాఁడైన సూర్యరాయక్షితీంద్రు
దయకు భాజన మయి సర్వదమన మగు ని
ఘంటు వను పుత్త్రుఁ దాతసంస్కరణ గన్న
వాని గొనివచ్చి సభలోన భర్తచేతి
కప్పగించెను విద్వత్సమక్షమందు,

*   *   *   *

శ్రీపిఠాపురరాజ్యలక్ష్మీవిభుండు
దానకర్ణుండు నిత్యసత్యవ్రతుండు
దీనవత్సలుఁ డఖిలాంధ్రమాననీయుఁ
డాంధ్రభోజుండు వేదశాస్త్రాశ్రయుండు
వినుతసదయుండు సతతపవిత్రహృదయుఁ
డర్థికల్పుండు సూర్యరాయప్రభుండు
ప్రథితసత్కీర్తి శుద్ధసత్త్వగుణమూర్తి
యాయురారోగ్యములు గల్గి యలరుఁగాత
మంచు దీవించు నీతీర్థు లనుదినమును. *

---

*ఇది యాంధ్రపత్రికలోఁ దొలుతఁ బ్రకటింపఁబడినది.

సంధి.

(ఆంధ్రభాషాసంధినియమముల చారిత్రకపరిశీలనము) మదరాసు విశ్వ విద్యాలయప్రాచ్యపరిశోధనాశాఖయం దాంధ్రప్రధానోపన్యాసకు లగు బ్రహ్మశ్రీ కోరాడ రామకృష్ణయ్య ఎం.ఏ. గారిచే రచియింపఁబడి విశ్వ విద్యాలయమువారిచే నాంధ్రశాఖయం దైదవగ్రంథముగఁ బ్రకటింపఁ బడినది. (వెల రు. 1-8-0) గ్రంథరచయిత లగు రామకృష్ణయ్యగారు సుప్రసిద్ధభాషాశాస్త్రపరిశోధకులు. భాషాశాస్త్రసంబంధములగు పెక్కు వ్యాసములఁ బత్రికలయందు వ్రాసి యున్నారు. విశ్వవిద్యాలయమున నిటీవల ద్రావిడభాషాశాస్త్రమును (Dravidian Philology) న్గూ గ్రంథమును వీరు ప్రకటించియున్నారు. భాషాశాస్త్రపరిశోధన మనునది వాఙ్మయప్రపంచమున నూతనవిషయము. పాశ్చాత్యపండితులు సంస్కృ తభాష నభ్యసించుచు దానిని దమభాషలతోడను లాటిను, గ్రీకు, మ న్నగుభాషలతోడను బోల్చి యందలివిశేషముల గ్రహించి యీశాస్త్ర విషయములఁ జర్చించుచున్నారు. ఇంకను బెక్కువిషయములు వివాదగ్ర స్తములైయున్నవి. ఆంధ్రభాష సంస్కృతప్రాకృతభాషలలోని పదముల గైకొనినను, ఆయాభాషలతో జన్యజనకసంబంధము లేని దనియు, ద్రా విడభాషలగు తమిళ, కన్నడ, మళయాళములతో సాజాత్యము కలి ద్రావిడభాషాకుటుంబమునకుఁ జెందిన దనియు భాషాపరిశోధకులు మ కు నిర్ధారణ మొనర్చి యున్నారు. అందు ముఖ్యముగ, కాల్డ్వెల్ మొద గు భాషాశాస్త్రజ్ఞు లేర్పఱచిన మార్గముల నేటిపరిశోధకులు భాష శాస్త్రవిషయములఁ జర్చించుచు నాంధ్రమున కితరద్రావిడభాషలతో నెట్టిసంబంధము గలదో నిర్ణయ మొనర్ప యత్నించుచున్నారు. అందు కాంధ్రు లందఱుఁ గృతజ్ఞులై వీరిపరిశోధనాఫలితములను గ్రహింపవల యున్నది.

సంధిస్వరూపము, లోపాగమాదేశములు, అత్వ, ఇత్వ, ఉత్వస ధుల లక్షణములు మున్నగునవి యీగ్రంథమున నూతనదృక్పథము న సరించి వివరింపఁబడినవి. కాని యిందు నిర్ణయ మొనర్పఁబడిన విష

ములు సర్వజనాంగీకారముం బడయఁజాలవు. 'వ్యాక్రియంతే వివిచ్య ప్రదర్శ్యంతే అనేన శబ్దాః ఇతి వ్యాకరణ'మ్మని పెద్దలువచింతురు. అట్టియుద్దేశముతో రచింపఁబడినవ్యాకరణములు వేఱు. భాషాశాస్త్రపరిశోధనావిషయములఁ దెలుపు గ్రంథములు వేఱు. వానికిఁ బరస్పరసంబంధము కలదు గాని వానిమార్గములుఁ బద్ధతులు భిన్నములు. ఈవిషయమును గ్రంథకర్తలు గుర్తెఱింగినచో గ్రంథమునందుఁ బ్రాచీన వైయాకరణనిరసనప్రధానము లగు వాక్యముల వ్రాసియుండరు. వివిధభాషలఁ బరిశోధించి వానితారతమ్యముల గ్రహియించి యందలి సామ్యభేదముల నేర్పఱుప యత్నించుట యాధునికప్రయత్నము. అట్టిపద్ధతులు తొల్కాప్పియము, శబ్దమణిదర్పణానుశాసనములు, చింతామణి, బాలవ్యాకరణము మున్నగు గ్రంథములఁ గానరావు. వీరి పరిశోధనలవలన వ్యాకరణసూత్రములు మాఱనేరవు. ఆయాసూత్రముల వివరింపఁబడిన విధానముల యుద్దేశమును మాత్రమే స్పష్టపఱచును. 'కలన్వాదుల నువర్ణంబున కుజ్జగు' అనుబాలవ్యాకరణసూత్రముపై వీరివిమర్శనమును జూడుఁడు. ద్రావిడభాషాసాహచర్యమున కలను, కొలను, మ్రాను మున్నగుపదములు బహువచనప్రత్యయములగు కళ్, గళ్ యనువానిలోని కకారగకారముల గ్రహించిన వనియు నందువలన 'కుజ్' విధానము నాంధ్రభాషా ప్రాచీనచారిత్రకచిహ్న మనియు(Historic Survival) మనమంగీకరించినను, భాషయందు బహువచనమున కొలఁకులు, యేకవచనమునఁ గొలను కానవచ్చుటచేఁ జిన్నయసూరిగారి సూత్ర మిసుమంతయును మాఱనేరదు. ఈవిమర్శనము 'కొలఁకులు' అను శబ్దస్వరూప మెట్లుకలిగెనను విషయమునుమాత్రమే నిశ్చయింప యత్నించుచున్నయది. 'భాషయొక్క ప్రస్తుతస్థితిని గ్రహించి వ్యాకరించి లక్షణమును లాక్షణికుఁడొకవేళఁ జెప్పినఁ జెప్పవచ్చు న'ని వీ రంగీకరించియే యున్నారు. ఎలి, చిళ్ళి, నరి యనునవి ఎలుక, చిలుక, నక్క యనువాని ప్రాచీనరూపములనియు నవి యంతరించిన వనియు వీ రూహించుట ప్రమాణరహితము. (పు. 13) ఆసందర్భముననే వీరు 'కొందఱు ప్రయోగించినను విశేషప్రచారములోనికి వచ్చిన రెండవరూపమున కనుగుణముగా తరువాతి

కాలపు వైయాకరణులచే నవి దిద్దివేయబడుటచేతనో...' అని వ్రాయుట వీరికాంధ్రవైయాకరణులపైఁ గలయాగ్రహమును వ్యక్తీకరించుచున్నది. ప్రమాణములఁ జూపక, ఎలిక, చిలిక యను ప్రయోగములు గలవని వ్రాయఁ జెల్లదు. నేఁటివిమర్శకబృందముతోపాటు వీరికిని నన్నయసూరిపై దురభిమానము హెచ్చు. 'మనలాక్షణికులకు నన్నయాదులయందును వారురచించిన భారతాదిగ్రంథములందును గలగౌరవాతిశయముచే వారాకాలమునఁ బ్రయోగించినభాషయే గాని వేఱుభాష సత్కావ్యంబులఁ జెప్పరా దని శాసించుటం జేసి తత్ప్రయోగప్రామాణ్య మను గుదిగల్లును దగిలించుకొని మనభాషకు మార్పు లేదని కొందరు తలంచుచున్నా' రని వీరు వ్రాసిరి. వైయాకరణులగు అథర్వణుఁడు, కేతన, పెద్దన, రామన, అహోబలుఁడు, అప్పకవి మున్నగు వారు కవులప్రయోగముల విమర్శించుచు, వానిసాధుత్వాసాధుత్వములవిషయమునఁ బడినపాటును వీరు తిలకించినచో నిటులు వ్రాసియుండరు. వైయాకరణులు ప్రయోగముల దిద్దివైచినచో వారిగ్రంథముల నట్టిచర్చల కవకాశమే యుండదు. భాషయును నియమరహితము గాదు. తమిళమున తొల్కాప్పియమ్, కన్నడమున శబ్దమణిదర్పణము, శబ్దానుశాసనము మున్నగు ప్రాచీనవ్యాకరణములు గలవు. అట్టియెడఁ గవులు స్వతంత్రులై కొన్నితావుల భిన్నమార్గమును గైకొనుచుందురు. ఆభిన్నమార్గమే కొంతకాల మయినపిదప నూతననియమము నేర్పఱుపవచ్చును. ప్రాచీనాధునికతమిళభాషలను, హొసగన్నడ హళగన్నడములను జూచినచో నట్టిదురవస్థ యాంధ్రమున కింకను వాటిల్లలే దని సంతసింపవలసియున్నది. కొన్ని ప్రయోగముల విషయమై గ్రామ్యగ్రాంథికవాదులు భిన్నాభిప్రాయులై యున్నారు గాని నన్నయతిక్కనలనాఁటి భాషకును నేఁటిభాషకును భేదములు విశేషముగ లే వని సహృదయులు గమనింపకమానరు. వ్యాకరణములను సత్కావ్యప్రయోగప్రామాణ్యమును గుదిగల్లులుగ నెంచుచు విశృంఖలులమై చరింతు మను నాధునికులకుఁ జెప్పవలసిన దేదియు లేదు. (పు. 5) అట్టి యడ్డంకులు లేనిచోఁ 'దాత్కాలిక భాషావిశేషముల సూచించు రెండ మూఁడు వ్యాకరణము లైనను బయలుదేరియుండు' నని వీరూహించుచు

న్నారు. పైనిఁ దెలిపిన యాంధ్రవ్యాకరణములు తాత్కాలికకవిప్రయోగ
మర్శనములతోఁ గూడియున్న వని తెలిపియున్నాము. ఇంకను వ్యాక
ణములు బయలుదేఱిన మనభాషయొక్క పరిస్థితు లెట్లుండునో తెలియు
కై సమగ్రవ్యాకరణముల రచించుకొఱకు నాధునికయుగమునఁ నెంద
పండితు లెన్నివిధములఁ బ్రయత్నించిరో వారి ప్రయత్నఫలితము
ట్టివో, ప్రామాణ్యము లెట్టివో మీరు గమనించినయెడ బాగుగ నుండి
యుండును.

సంధిస్వరూపము వివరించుచు మీరు 'పూర్వాపరాచ్చులనడుమ
ాగమాక్షరలు వచ్చి చేరు ననుట సహజస్థితి కా దనియు నీయాగమా
లు... ప్రాచీనాఖండవాక్యస్వరూపమును గ్రహించి దానినిబట్టి పరిశీ
ంచి తెలిసికొనవలయు ననియు' వ్రాసియున్నారు. తారిపోరివాలా
రు (పు. 27) చెప్పినటులు భాషాశాస్త్రమునఁ బదమునుగాక వాక్య
నే ప్రధానముగఁ గైకొనవలెనని యు, నాప్రధానవిషయమును స్మరిం
యే వ్యాకరణశాస్త్రముల రచియింపవలె ననియు మన మంగీకరింపవ
్పను. కాని 'వెలయాలు, ధీరురాలు మున్నగుచోటుల యకారరేఫ
ులు సహజముగఁ బూర్వశబ్దగతములై యనుచితవిభాగమువలనఁ గాని
బ్దస్వరూపము మాఱుటవలనఁ గాని యాగమములుగా గ్రహింపఁబ
వనుట సరికాదు. తలై, మలై, యను తమిళపదములవలెనే ప్రాచీ
ంధ్రమున విలైమున్నగునవి గల వనుట ప్రమాణరహితము. తమిళపద
లయందలి 'ఐ' కారమే యడాగమమున కాధార మనుట యసమం
ము. పూర్వపదస్వరూపములకు హానికలుగకుండుటయు, నర్థస్ఫురణ
నుచ్చారణసౌకర్యమును సంధికిఁ బ్రయోజనము లని మీరు గ్రహిం
యున్నారు. సంస్కృతభాషయందు యణాదేశము కలదు. సుధ్యుపా
ః, మధ్వరిః మున్నగునవి. తమిళ, కన్నడభాషల నీయడాగమ, వడా
ములు గల వని మీరిచ్చినయుదాహరణములే కలవుగదా. వీనినన్నియు
ఖండవాక్యములఁ గలపదములభేదించి, కాలక్రమమును శబ్దస్వరూపము
ఱుఁగమి యాగమములుగఁ గైకొనిరనుట యుక్తియుక్తముగాదు. 'స్వరే
్వరస్య లోపః; న నామభాగ ప్రధ్వంసే' యను కర్ణాటభాషాభూషణ

మునఁ దెలుపఁబడినటులు హరి + అతను, రాముడా + ఎక్కడ మున్నగు
స్థలముల స్వరస్ఫురణమునకై నామరూపము చెడకుండునటులు యడాగ
మము కలిగిన దని తోఁచకమానదు. అర్థము చెడని తావుల వికల్పముగ
మేనత్త, మేనయత్త యని ప్రయోగించుటయుఁ గలదు. ఉచ్చారణమున
అ, ఇ, ఉ, అనుస్వరములకు యకారవకారములు స్వాభావికముగ
గలుగును. సంధిలేనియపుడు యకార ముచ్చారణసౌకర్యమునకు వచ్చిచే
నని గ్రంథకర్తగారు తాటి, మఱ్ఱిశబ్దముల సందర్భమున వ్రాసిరి. (పు. 49.
ద్రవిడభాషల యడాగమ, వడాగమములే దీని నిరూపించుచున్నవి. కొన్ని
స్థలములఁ బ్రాచీనశబ్దస్వరూపమువలనఁ గలుగుటయుఁ గలదు. (పొద
రిల్లు, పేదరాలు...) ఆగమములు స్వరములమధ్య చేరుట సహజము
కాదనియు, భాషలో నిలిచిన 'వెలయాలు' మున్నగుశబ్దముల విడగొ
నపుడు వాని నాగమములుగా గ్రహించి రనియు మన మంగీకరింపఁజా
లము. వెలయాలు మున్నగువానిలో యడాగమసాదృశ్యముచే మ
యావు, సీతయడిగెను మొద లగునవి వచ్చె నఁట ! (పు. 32). సంహి
యందు, యడాగమ, వడాగమములు సహజములు. అర్థస్ఫురణమున
సుకరముగ నుచ్చరించుటకై యేర్పడినవి. తమిళ, కన్నడములలో
కార, వకారములు గ్రహింపబడినవి. ఆంధ్రమున యకారముమాత్ర
గైకొనఁబడినది. ఉచ్చారణసౌకర్యమున కట్టివి గలుగుటగలదు. వాని
పాశ్చాత్యులు Glides అందురు.

పొదరిల్లు మొదలగువానియందు రేఫాగమ మెట్లు కలిగె న
విషయమున, పొదరు ప్రాచీనపద మనియు, పొదరు + ఇల్లు = పొదరి
అయిన దనియు, కాలక్రమమున పొదరుశబ్దమునందలి రు కారము న
షఁగా, సంధియందు రేఫాగమము గైకొనఁబడిన దనియు వీరు వ్రాసి
న్నారు (పు. 23). చిన్నయసూరిగూడఁ బొదరుశబ్దము గలదని గ్రహిం
యేయున్నాఁడు. సంధిస్వరూపమును కేతన, పెద్దనాదులు సరిగ
చించి రనియుఁ, జిన్నయసూరి సంస్కృతవ్యాకరణభక్తిని నథర్వణుని
సరించి భిన్నమార్గమును ద్రొక్కె ననియు వీరు వ్రాసిరి. తమిళ, కన్న
సంధిస్వరూపమునకును, అథర్వణకారికకును భేదము లేదు.

"ఆద్యంతవర్ణయో రైక్యం సన్ధి రిత్యుచ్యతే బుధైః" అని యథర్వణుఁడు. శబ్దమణిదర్పణ, తొల్కాప్పియముల నదియే గలదు. కాని యాంధ్రమునఁ బూర్వరూపసంధి లేకపోవుటచే నథర్వణుఁడు 'పూర్వస్య పరరూపత్వ మత్రైవ నియతం భవేత్' అని చెప్పియున్నాఁడు. 'ద్రుతాంతములు తప్ప హలంతములు లే వనియే చెప్పవలయును' (పు. 19). 'ఇచ్చట విశేషముగా సంధికార్య మేమియు లేదు. కావుననే ద్రుతాంతములకు సంధిలే దనుసూత్రమును బాలవ్యాకరణకారుఁడు కల్పించియున్నాడు.' (పు. 20). 'ప్రాయికముగా నాంధ్రభాష యజంతభాష' (పు. 18,19). పైవిషయముల నంగీకరించిన గ్రంథకర్తలు చిన్నయసూరి 'పూర్వపరస్వరంబులకుఁ బరస్వరం బేకాదేశం బగుట సంధినాఁబడు' అనిన బాలవ్యాకరణసూత్రము నాక్షేపించుట వింతగానున్నది. 'లోపాదేశాగమాది కార్యములు సంధికార్యములు కాకపోవచ్చు నను' వీరియాక్షేపము కేవలము పై సంధిస్వరూపనిర్ణయమునకే గాక కన్నడ తమిళ సంధిలక్షణములకుఁ గూడ వర్తించుచున్నది. మఱియు లోపాగమాదేశములు సంహితయందు గలుగు ననినచోఁ జిన్నయసూరి సంధినిర్వచనమున దోషముండదు. సంధి కుపాంగము లనుట దగునేమో కాని యవియే సంధి యనుటయుఁ బొసఁగదు.

మఱియుఁ జిన్నయసూరి సంస్కృతపద్ధతి ననుసరింపలేదు. యజంతహలంతవిభాగములనుమార్చి, తద్ధిత, ఆచ్ఛిక, కారక, సమాస, క్రియా, ప్రకీర్ణ పరిచ్ఛేదము లని కైకొని యున్నాఁడు. కన్నడవైయాకరణులపద్ధతి తెలుఁగువారిదానివలె సంస్కృతపద్ధతి ననుసరింపక ద్రావిడభాషాసంప్రదాయమునే యవలంబించుచున్న దని చెప్పవలసియున్నది' అని 26 వ పుటయందును, ద్రావిడభాషలలోని సంధివిధానమునకును, సంస్కృతభాషలోని సంధివిధానమునకును సంబంధ మేమాత్రమును లేన ట్లగపడుచుండుటేగాక యివి భిన్నపద్ధతుల ననుసరించి బయలుదేరినట్లుకూడ తోఁచెడిని' అని 39 వ పుటయందును గలదు. ఇట్టివాక్యములు పరస్పర విరుద్ధములు.

మూఁడవయధ్యాయమున స్వరసంధినిగూర్చి కొన్ని విషయములు చర్చింపఁబడినవి. ద్రుతతరోచ్చారణమువలన భాషయందు వర్ణలోపము గలుగు ననియు, నుచ్చారణసౌకర్యమే సంధిప్రయోజన మనియు, శబ్ద స్వరూపము నశించుట గాని యర్థస్ఫురణము కలుగకుండుట గాని యున్నచో సంధి యుండనేర దనియు వీరు గ్రహించియే యున్నారు. కవులు నిరంకుశులై గాని ఛందస్సౌకర్యమునకుఁ గాని లక్షణవిరుద్ధముగఁ బ్రయోగించుట గల దనియు నంగీకరించిరి. కాని తత్సమసంధి, క్త్వార్థకేకార సంధి మున్నగువానినిగూర్చి ముచ్చటించుచు, వ్యవహారమున సంధిగత రూపము వ్యాప్తిగాంచి యుండుటచే నొకానొకకవి తననిరంకుశత్వబలముచే పూర్వలక్షణములశాసనము నతిక్రమించి యీరూపమును శిష్ట కవితలోఁ బ్రయోగింపగలిగినాడు' అని లిఖించియున్నారు. (పు. 43) కవు లీలక్షణవిరుద్ధప్రయోగములను గ్వాచిత్కముగ నుపయోగించియు న్నారు. తత్సమసంధిం జూడుఁడు. 'గంగనుకాసై' 'చేష్టుడిగ,' 'శ్రీరంగ భర్తంచు' నివి మూఁడు నాముక్తమాల్యదయందే గలవు. కృష్ణరాయల కాలమునాఁటి మఱేగ్రంథమున నిట్టిప్రయోగములఁ గానము. భారతాదు లవిషయముఁ జెప్పనేల? మఱియు సూక్ష్మదృష్టి నరసినచో నవి లాక్ష ణికములే యగునేమో? అథర్వణకారికలఁ గల 'కుత్రచి త్సంస్కృతే యోపి ప్రాణో ప్యత్ర చ్యుతో భవేత్' (సంధి-3) అనుకారిక ప్రకార ము పైప్రయోగములు లాక్షణికములే. "సంధి ర్నా చో చ్యనుత్ః వాఽత్ః" అను చింతామణిసూత్రములును పైప్రయోగముల నిరసిం చుటలేదు. భారతమునం దట్టిప్రయోగములు గానరాకపోవుటచేఁ దత్స మాదిసంధుల నిరసించి రని మన మనినను, అథర్వణమతము ననుసరిం చుటచే లక్షణవిరుద్ధము లన సాహసింపఁజాలము.

సంధి యుచ్చారణసౌకర్యమే ప్రయోజనము గాఁ గలదగుటచే నర్థము చెడని పట్టుల భిన్నమతము లుద్భవించినవి. శ్రుతికటువుగ నుం డని స్థలముల క్త్వార్థకేకారసంధిని ప్రథమమునుండియుఁ గవు లంగీకరిం చుటలఁ గన్పడుచున్నది. అందుననే వైకల్పికబహుళనియమాదులు వచ్చి నవి కాని యొకకాలమున నొకప్రయోగమును మఱియొకకాలము

నుఱి యొక్క ప్రయోగము నుండుటచే నిటీవలికవులు వ్యవహారమునుండి
యాయాప్రయోగములఁ గైకొని రనుట సహేతుకము గాదు: అల్లె
ఆకు, అంత, అయ్య, అక్క మొదలగు శబ్దములు, పరమగుచో నిత్య
సంధిని కొందఱు విధించి రనిన నటిస్థలముల యడాగమము ప్రాచీకటు
గ నుండుటయే కారణ మని గ్రహింపవలసియున్నది. అందులకుఁ గూడ
థర్వణుని 'భవంతి కేచి చ్ఛబ్దాస్తు సాంగత్యే నైవ సాధవః' అనుసూ
క్తియే ప్రమాణ మగుచున్నది. కవు లేయేకాలమున నిట్టిప్రయోగముల
గ్రహించిరో, యెన్ని యోపర్యాయములు లక్షణము ననుసరించి రచించిన
వులు కొలఁదిస్థలముల నేల లక్షణవిరుద్ధములగు శబ్దముల వాడిరో విచా
ంచిన వీరివ్యవహారవాద మప్రాస్తమగును.

ఏమ్యాదులసంధిని గూర్చి వ్రాయుచు నాశబ్దము లన్నియుఁ బ్ర
మమున హలంతము లనియు, ఏమ్ మున్నగునవి వానిప్రాచీనరూపము
నియు, మఱి, తెలివి యనుపదముల ఇకార మసహజ మనియు, మఱు,
తెలివు అనునవే వాని ప్రాచీనరూపము లనియు, మఱియేమి అను య
ాగమరూపము మఱి యవ్యయముగా వాడుకకు వచ్చిన తరువాత కలి
న దనియు 58-61 పుటల వివరింపఁబడినది. తమిళ కన్నడ భాషలలో
హలంతములు పెక్కులు గలవు. ఆయారూపములఁ గైకొని యాంధ్రభాష
ముందును ప్రాచీనరూపము లన్నియు హలంతములుగ భావించుట సరి
ాదేమో ? భాష నైసర్గికముగ నజంత మగుటచేఁ దత్సమముల 'ధేను
, మరుత్తు' అను పదముల నుకారము చేర్పఁబడినది. ఒకవేళ ప్రథమ
మునసే యన్యభాషాపదముల హలంతములుగ నుండువానిని దమభా
ాసంప్రదాయానుసార మజంతములుగ మార్చుకొని రనినను వీరివాద
ము నిలువదు. ప్రథమమున నాంధ్రమున నన్నియు హలంతములనుటకుఁ
గిన ప్రమాణమును మృగ్యము.

'కూర్చుండిరి యొండొరుం గదిసి' యను శ్రీనాథప్రయోగము
న్నకవి 'పరపురుషక్రియల ప్రకృతిభావము కలదే' యని యాక్షేపిం
ుట సరి యనియు, నన్నకవి నంముల కథిక్షేపించు టసమంజసం బనియు
రు వ్రాసిరి. "ప్రయోగశరణాః వైయాకరణాః" అను భావము వదలి

శాస్త్రము బలవత్తర మని గ్రహించువారల యాక్షేపములకు హద్దులే దనిరి. ఈసందర్భమున గ్రంథకర్తలు,

'ప్రథమే చోత్తమే చైవ క్రియేతో వా భవే చ్చ్యుతిః
నిత్య మన్యస్య వికృతౌ క్త్వార్థేతో న భవే త్సదా.'

అను నథర్వణకారికను స్మరించిన (సంధి-6) యప్పకవి శ్రీనాథుని నిరసించుట తగ దని యంగీకరించి యుందురు. ఒకవేళ నప్పకవి చింతామణి ప్రామాణ్యమునే యంగీకరించె నన్నను, అథర్వణమతము సరి కాదని వ్రాయవలెను గాని 'విరచించెను, శ్రీనాథుఁడు......గానక' యని వ్రాయుట, సమంజసము కాదు గదా. ఈసందర్భమున 'దనుగానక శ్రీనాథుని గానఁడనియన్నందుకు మిగులనచ్చెరువగుచున్నది' యను ద్విత్రింత్రిణీ సీతారామకవిగారి యథర్వణకారికా వ్యాఖ్యను, 'కాకునూ ర్యప్పకవిస్తు ఏత ద్గ్రంథసంపాదనవైధుర్యేణ శ్రీనాథస్య భ్రాంతత్వ మాహ' యను మహాబలపండితుని వ్యాఖ్యానమును స్మరింపవలసియున్నది. మఱియు'నిత్య మనుత్తమపురుషక్రియాస్వితః' అను నన్నయసూత్రమున పురుషశబ్దమువలనఁ బ్రథమపురుషము వివక్షితమైన దని కొందఱును,పూర్వసూత్రము నుండి 'అనాదిషు' అను మాటల ననువర్తింపఁ జేయవలయు నని కొందఱును వ్రాయుచున్నారు. అపుడు రెండుమతము లుండకపోవుటయే గాక యప్పకవి యాక్షేపణమున కెట్టిప్రసంగమును నుండదు. ఉకారసంధిని (పు 64-86) గూర్చి వ్రాయుచు గ్రంథకర్తలు ప్రథమమున నాంధ్రభాషలో హలంతములే యుండె ననియు, నుకార ముచ్చారణసౌకర్యమునకై వచ్చిచేరిన దనియు, నిర్ధారణ మొనర్చి ఉకారసంధిని హలంతములగు పదములపై వచ్చినసంధి యని గ్రహించియున్నారు. ఆంధ్రమహాభారతము మున్నగు ప్రాచీనగ్రంథములఁ గాని యంతకుఁబూర్వమున గలశాసనాదులయందుగాని హలంతరూపములు గాన వచ్చుటలేదు. ఒండురెం డున్నవవి భాష హలంతమని నిర్ధారణమొనర్పవు. (పట్టణంబుల్, వారల్) మనకు శాసనములు 7, 8 శతాబ్దములనుండి దొరకినవి. అంతకుఁ బూర్వమున హలంతములు గల వని గాని కొందఱుభాషావేత్తల మతమున న్శోకశే ద్రావిడభాష గల దని గాని మన మూహించిన నట్టివాదము భాషాస

ర్య వాదముపై మాత్రమే యాధారపడియుండును. మఱియు వీరు ప్రాఁ
తాదులను గూర్చి వ్రాయుచుఁ బ్రాఁత మున్నగు శబ్దములపై సంధి రా
లే దనియు, హలంతప్రాచీనరూపములగు, పరమ్, ఎళ్, మీాం, కొఱ్మ్,
త్, వణ్, నిత్ నుండి ప్రాఁగెంపు మొదలగుపదములు కల్గిన వనియు,
రందలి యనునాసికములు తరువాత వచ్చిన వనియు, బ్రాఁతాదులపై
సంధి యనుట వైయాకరణుల మాధ్య మనియు వ్రాసిరి. అటులనే యా
మ్రేడితములగు అందనుకులు, ఇజ్జింకులు, ఇల్లిగులు, చెల్లాచెదరు మున్న
గుపదముల విడదీసి మొదటిపదమగు ప్రాచీన హలంతరూపమునకును
రెండవపద మగు యజంతరూపమునకును సంధి యొనర్చిరి. వీరివాదము
ను జూడఁ బ్రాచీనకాలమున హలంతాజంతరూపములు రెండు నొకకా
లముననే యున్నవనుట స్పష్టము. ప్రాఁగెంపు అని సంధికలిగినకాలము
నఁ బ్రాఁతశబ్దముకలదా లేదా? అట్లు భాషయందున్నచో 'పరమ్' శబ్ద
ముకూడ నాంధ్రమునఁ గలదా ? అట్టు లొకవేళ నున్న దనుకొనినను
ప్రాఁత, క్రొత్త, చెన్ను మున్నగునవి వదలి ప్రాచీన హలంతరూపముల
తో సంధి నొనర్పఁ గారణ మేమి ? సంస్కృతపదంబులకుఁ గూడ డు,
ము, వు, లఁ జేర్చి కైకొనిన ప్రాచీనాంధ్రులు ప్రాఁతాదుల యొక్క
హలంతరూపములకు సంధినొనర్చి రనిన నమ్ముటకు వీలులేకున్నది. ఈ
వాదమును భాషాశాస్త్రవేత్తలు విమర్శింతురుగాక. అయిదాఱధ్యా
యములు గసడదవ సరళాదేశములను, కళాద్రుతప్రకృతికవిభాగమును
గూర్చియు ముచ్చటింపఁబడినది. మిగిలిన ద్రావిడభాషలలోని నియమ
ములు సూచింపఁ బడినవి.

ద్రుతములనుగూర్చి వ్రాయుచు 'లిఙ్గాట్టుల మజ్జరకెను నువర్ణం
బులగు' (బాల-క్రియా-16) నను సూత్రమును విమర్శించుచు 'పోయఁ,
తడవాయఁ' మున్నగురూపములు శిష్టవ్యవహారమునకు వచ్చిన వనియు
నవి యంగీకరింపవలయు ననియు గ్రంథకర్తలు వ్రాసియున్నారు. కాని
వి రుదాహరించిన ప్రయోగములు మూఁడును వేంకటనాథకవి పంచతం
త్రములోనివి. కేవల మొకటు రెండు ప్రయోగములపై నాధారపడి భాషా
శాస్త్రనియమముల మార్చుటయుఁ బ్రాచీనశబ్దస్వరూపము నేర్పఱచు

టయు లోకవిరుద్ధము. మ ఱేకవియును నిట్టి ప్రయోగములను జేసినటులు గానరాదు. ఈగ్రంథమును భాషాశాస్త్రపరిశోధనల ననుసరించి నూతన దృక్పథములోఁ బెక్కు విషయములు చర్చింపఁబడినవి. వివాదాంశములు చాలఁగలవు. పాఠకులు స విమర్శకులై క్షీరోదకన్యాయమున నందలి గుణమునే గ్రహింతురు గాక.

తాతాచరిత్రము.

ఇది కాకినాడనివాసులు కొమాండూరి శఠకోపాచార్యులు ఎం.ఏ; బి.యల్. గారిచే రచింపఁబడినది. భారతదేశమున సుప్రసిద్ధపురుషులలోఁ బరిగణింపఁబడిన జంషెడ్జి నస్సర్వాంజీతాతాగారి జీవితచరిత్రమును సులభ శైలినాంధ్రమున రచియించియీగ్రంథకర్తలాంధ్రయువకులకు మహో పకార మొనర్చియున్నారు. జీవితచరిత్రములు (Biographies) మన భాషయందు విరళముగఁ గలవు. మహాపురుషుల జీవితచరిత్రము లితిహాస మున కాధార మగుటయే గాక యట్టివాని కలయికయే యితిహాస మగు చున్న దని పాశ్చాత్యవిమర్శకు లిటీవల గ్రహించియున్నారు. అటులగు చో నిట్టి జీవితచరిత్రము లితిహాసభాగములే యనం దగి, యువకులహృ దయముల నుదారభావము లుద్భవింపఁజేయుచు, వారిభావిజీవితమునకు ను, దేశోద్ధరణమునకును మార్గదర్శకము లగుచున్నవి. తాతాగారి నిరా డంబరజీవితము, దేశసేవయు, వ్యాపారదక్షతయు, దాతృత్వము, కార్యదీక్ష మున్నగు సద్గుణములు మనకనులకుఁ గట్టునటులుగ వారిజీవితచరిత్రము వ్రాయఁబడినది. గ్రంథకర్తలాంగ్లభాషయందు, హారిసు, వాచా, మొద గువారు రచించిన గ్రంథముల యొక్కయు వ్యాసములయొక్కయు సా మును గ్రహించి మొదట 1921 సంవత్సరమునఁ బ్రకటించిన తమగ్రం మును బహువిషయముల మార్చి నూతనముగఁ బ్రకటించిరి. పాశ్చా త్యులలో ఫ్రేజరు, జంకిన్సు మొదలగువారు తాతాను గూర్చి వ్రాసి ప్రశంసావాక్యములే యాతనిఘనతను ఘోషించుచున్నవి. ఇట్టిగ్రంథమ లాంధ్రాభ్యుదయమునకు వికాసమును గూర్చునటలో నెట్టిసందియమ నుండదు. వెల పదియణాలు. గ్రంథకర్తలయొద్ద దొరకును.

కావ్యాత్మ.

రచయిత శ్రీమాన్ శెట్టలూరి వేంకటరాఘవఅయ్యంగారు-బెజవాడ.

ప్రకాశకులు:-ఆంధ్రగ్రంథమాల చెన్నపురి, ఇరువదియాఱవ ప్రచురణము, వెల. 2 రూపాయిలు. పుటలు 4-327.

భరతముని మొదలు పండితరాయజగన్నాథునివఱకు సంస్కృతాలంకారశాస్త్ర మెట్టిపరిణామమునుఁ జెందినదియునుఁదెలుపుటయే యిందలి ప్రధానాంశము. విశ్వజనీన మగు గీర్వాణభాషావాఙ్మయమునకు నికషోపల మనఁదగిన యలంకారశాస్త్రతత్త్వమును జరిత్రాత్మకముగఁ దెలుపుగ్రంథము లాంధ్రభాషలో లేవు. శ్రీవేంకటరాఘవయ్యంగారిట్టి కొఱఁతఁ దీర్చినందునఁ బ్రశంస్యులు-

ఈగ్రంథమునకు మాతృక యాంగ్లమునఁగల సుశీలకుమారసుధీగారి 'సంస్కృతాలంకారశాస్త్రచరిత్ర' ద్వితీయభాగము- గ్రంథకర్తలు పీఠికయందు పాండురంగవామనకాణే, శంకరను మొదలగు విద్వాంసులాంగ్లమున రచియించిన గ్రంథములు పరిశీలించినట్లు వ్రాసినను పైసుశీలకుమారసుధీగారి గ్రంథమునకే యిది యనువాద మని చెప్పనొప్పును- అయినను శ్రీవేంకటరాఘవ అయ్యంగారు మూలగ్రంథాభిప్రాయానుసారముగ, నాంగ్లమురాని సంస్కృతాంధ్రపండితుల కుపయోగించునట్లుదీనిని రచియించియుండుట శ్లాఘాపాత్రము.

శాస్త్రతత్త్వరచనమును గావింపఁబూనునట్టి గ్రంథకర్తలు, కేవలానువాదములపై నాధారపడక, యనువాదములకు మూలము లగుగ్రంథపరంపరను లెస్సగఁ బరిశోధించి రచియించుట శాస్త్రీయవాఙ్మయాభివృద్ధికి నుత్కర్షాధాయకము. కావ్యాత్మగ్రంథకర్త కేవలము 'డే' గారి సిద్ధాంతము లనువదించుటచే నచ్చటచ్చట ప్రమాదములు దొరలినవి. గ్రంథరచనాపథకము మనకు నూతనమైనను గ్రంథమున కాధారములగు నలంకారగ్రంథములలోని విషయములు, విమర్శనములు సిద్ధాంతములు మనకుఁ గ్రొత్తవిగావు. 'డే' గారి గ్రంథము ప్రకటింపఁబడిననాఁటినుండి, వారి సిద్ధాంతములే పెక్కుతారుమారైనవి. పరిశోధకుల కవి తెలిసినయవియే. కావున గ్రంథకర్తగారు, మూలగ్రంథములను గూడఁ బరిశీలించి నూతనపద్ధతులపై, నిట్టి గ్రంథము లింకను సులభశైలితో రచియించి భాషాసేవ సేయుదురుగాత !

భాసుఁడు.

కిళాంబి రాఘవాచార్యులుగారు ఎం. ఎ., బి. ఎల్. కాకినాడ.

---

7. భామహుఁడు (7 వ శతాబ్దము) తనకావ్యాలంకారమున న్యా యవిరోధమున కుదాహరణమొసంగుచు, ప్రతిజ్ఞాయౌగంధరాయణము నందలి కథను విమర్శించియున్నాఁడు. (పరిచ్ఛేద. 4- శ్లో. 40-47)

విజిగీషు ముపన్యస్య వత్సేశం వృద్ధదర్శనమ్
తస్యైవ కృతినం పశ్చా దభ్యధా చ్చారశూన్యతామ్. 40
అంతర్యోధశతాకీర్ణం సాలంకాయననేతృకమ్-
తథావిధం గజచ్ఛద్మ నాజ్ఞాసీ త్సస్వభూగతమ్. 41
యదివోపేక్షితం తస్య సచివైః స్వార్థసిద్ధయే
అహోను మందిమా తేషాం భక్తిర్వా నాస్తి భర్తరి. 42
శరా దృఢధనుర్ముక్తా మన్యుమద్భి రరాతిభిః
మర్మాణి పరిహృత్యాస్య పతిష్యంతీతి కానుమా. 43
హతోఽనేన మమభ్రాతా మమపుత్రః పితా మమ
మాతులో భాగినేయశ్చ రుషా సంరబ్ధచేతసః. 44

... ...

సచేతసో వనేభస్య చర్మణా నిర్మితస్య చ
విశేషం వేద బాలోఽపి కష్టం కిను కథంను తత్. 4

ఇంకఁ బ్రతిజ్ఞాయౌగంధరాయణమని స్పష్టముగఁ దెలుపకున్న ను, భామహుఁడు దానినే ముందిడుకొనెనని 'హతోఽనేన మమభ్రాతా అనుశ్లోకము సూచించుచున్నది. ప్రథమాంకమున హంసుని ప్రాకృ వాక్యముల 'అణేణ మమ భాదా హదో, అణేణ మమపిదా, అణేణ మమ సుదో, మమవయస్స త్తి...' భామహుఁడు సంస్కృతీకరించెనని తోఁచు చున్నది. కొందఱు విమర్శకులు భామహుఁడు బృహత్కథను విమ చెను గాని ప్రతిజ్ఞాయౌగంధరాయణమును గాదని వ్రాసిరి. అది యు యుక్తముకాదు. బృహత్కథాస్వరూపమే మన కుపలబ్ధము కానపు దానియందు 'హతోఽనేన...' అనునది కల దని యెట్లు విశ్వసింపఁగ

ు ? అది కథాసరిత్సాగరమున లేదు. ఉపలబ్ధమగు ప్రతిజ్ఞాయౌగంధ ాయణమును ద్రోసిపుచ్చి బృహత్కథయందుఁ గల దనుట వింతగనున్న మఱియు నలంకార గ్రంథములఁ దత్కర్తలు విమర్శనముకొఱకుఁ కటింపఁబడిన నాటకాదుల నుదాహరణముగఁగొనుట స్వాభావికము. ామహుని ప్రతిజ్ఞాయౌగంధరాయణకర్తయే యనుసరించి 'హతోఽ న మమభ్రాతా...' యనుదానిని దననాటకమునం జేర్చికొనె ననుట ఁ దగిన యాధారములు మృగ్యము.

8. వామనుని కావ్యాలంకార సూత్రములందు (క్రీ. శ. 8, 9 ాబ్దములు).

'శరచ్చంద్రాంశుగౌరేణ వాతావిద్ధేన భామిని
కాశపుష్పలవే నేదం సాశ్రుపాతం ముఖం మమ'

అను స్వప్నవాసవదత్తమునందలి శ్లోకము (అంకము IV శ్లో. 7) ్యాజోక్తి కుదాహరణముగ నొసంగఁబడినది.

'యాసాం బలి ర్భవతి మద్గృహదేహలీనాం' అను చారుదత్తశ్లోక ము (అంక. I శ్లో. 2) 'యో భర్తృపిండస్యకృతే న యుధ్యేత్' అను ్రతిజ్ఞాయౌగంధరాయణములోని శ్లోకపాదమును (అంక. IV శ్లో. 3) ండ నుదాహరింపఁబడినవి.[1] తిరువనంతపురనాటకములలో నివి యున్న ఁ గలవు. ఇదియే చారుదత్త, వాసవదత్త, ప్రతిజ్ఞాయౌగంధరాయణ ల ప్రాచీనతను నిరూపించుచున్నది.[2] హీరానందశాస్త్రిగారూహించి ు లివియన్నియు లోకోక్తులవంటివి గావు.[3]

9. బాణుని హర్షచరితములోని 'సూత్రధారకృతారమ్భైః' అను కము పైని సూచింపఁబడినది. భాసుని నాటకములు సూత్రధార ప్రవే నంతర మంగళశ్లోకముతోఁ బ్రారంభింపఁబడుటచే బాణుఁడు భాస టకముల కది ముఖ్యవిశేషముగ నిరూపించియున్నాఁడు. భాసుఁ

1. నిర్ణయసాగరప్రతి పు. 57.

2. ,, పు. 60, 69.

3. 'Bhasa and the authorship of the thirteen Trivendrum plays — Memoirs *of Archaeological Survey No. 28.*

డనుకవి నాట్యశాస్త్ర మొకదానిని రచించినటుల రాఘవభట్టు వ్యా
ఖ్యానమునఁ గలదుగదా! భరతుని నాట్యశాస్త్రమునకు విరుద్ధముగ
మఱియొకశాస్త్రమును రచించి యందులకు నిదర్శనముగ నీనాటకముల
వ్రాసియుండెనా? నాట్యశాస్త్రము భాసునకుఁ దెలియ దనుట యొక్క
డు. అవిమారకమున (అంక. II) 'అత్థి రామాఅణం ణామ ణట్టసత్థం-
(అస్తి రామాయణంనామ నాట్యశాస్త్రం)-అని నాట్యశాస్త్రము ప్రశం
సింపఁబడినది. అది పాణిని కాలమునాఁటి నటసూత్రములనుగూర్చివ్రాయఁ
బడియుండ లేదు. మఱియు మిగిలిన నాటకములయందు- ప్రకరణ, విష్కం
భక, మిశ్రవిష్కంభక, ప్రవేశ, ప్రస్తావనాదులు వాడఁబడినవి. పంచరా
త్రమున[1] బృహన్నల ప్రాకృతమున విరాటరాజుతో సంభాషింపఁబోవ
నతఁడు 'ఊర్జితంకర్త; సంస్కృత మభిధీయతామ్' అని పలుకును. కావు
భాసునికి నాట్యశాస్త్రజ్ఞానము గల దనుట స్పష్టము.

భరతశాస్త్రవిరుద్ధముగ నూరుభంగమున దుర్యోధనుఁడును, ప్ర
మానాటకమున దశరథుఁడును, నభిషేకనాటకమున వాలియు, బాలచ
తమునఁ జాణూరముష్టికకంసులును నాట్యరంగమున మృతిఁజెందుదురు
దీనివలనఁ గవి భరతునికంటెఁ బ్రాచీనుఁ డనరాదు. భరతనాట్యశాస్త్ర
నురోధముగ, కళ్యాణసౌగంధిక, ఆశ్చర్యచూడామణులయందు రంగము
యుద్ధము ప్రదర్శింపఁబడినది. విద్ధసాలభంజికయందు 'తతః ప్రవిశ
విబుద్ధో విదూషకః సుప్తాచ బ్రాహ్మణీ; బ్రాహ్మణీ ఉత్స్వప్నాయతే' అ
యుఁ గలదు. పార్వతీపరిణయవిద్ధసాలభంజికాదుల వివాహమంగళవ
రంగస్థలమున జరుపఁబడినది. కవినామము ప్రస్తావనయందుఁ దెలుపఁబ
వలయు నని నాట్యశాస్త్రము ఘోషించుచుండఁ (V- 154) బెక్కు నా
కములయందును భాణములయందును కవినామము గానరాదు. ఇట్టివి
యములు కవియొక్క స్వతంత్రతను సూచించును, లేనిచో నతఁడు మ
రొకనాట్యశాస్త్రపద్ధతి నవలంబించె ననవలయును.

బాణుఁడు 'సూత్రధారకృతారమ్భైః' అని వ్యర్థముగఁ బలి
ననరాదు. భాసుఁ డవలంబించిన పద్ధతినే కాలక్రమమున దాక్షిణాత్య

1. పుట. ౮౪.

ంగుశక్తిభద్రాకు లనుసరించి రనఁదగును. ఇఁకఁ బతాకభూమికాయుతము
ని బాణుఁడు వ్రాసినది మననాటకచక్రమునఁ గననగునా ?

"...నాటకై ర్బహుభూమికైః । సపతాకై ర్యశో లేభే భాసో
దేవకులైరివ"॥ అనికదా బాణుఁడు వ్రాసెను. భాసుఁడు తననాటకముల
మంమఁ బాత్రములను విశేషముగఁ జేర్చియున్నాఁడు. స్వప్నవాసవదత్త
ప్రతిజ్ఞాయౌగంధరాయణముల 16 పాత్రములును, అవిమారకమున 21,
అభిషేకమున 17, బాలచరితమున 37, పంచరాత్రమున 19, ప్రతిమా
నాటకమున 21 పాత్రములును గలవు. 'నాటకై ర్బహుభూమికైః'
అను బాణవచన మీనాటకములకు వర్తించుచున్నది.

సపతాకైః :—బీజబిందుపతాకప్రకరీకార్యలక్షణము లర్థప్రకృ
తు లని నాట్యశాస్త్రములు దెల్పుచున్నవి. అందు పతాక యనునది-

'య ద్వృత్తం హి పరార్థ్యం స్యా త్ప్రధాన స్యోపకారకమ్ ।
ప్రధానవచ్చ కల్ప్యేత సా పతాకేతి కీర్తితా॥ అని భరతునిచే (19-23)
ర్ణించఁబడినది. 'సానుబంధం పతాకాఖ్యం ప్రకరీచ ప్రదేశభాక్'
నిదశరూపకమునఁ గలదు. 'దూరం య దనువర్తతే ప్రాసంగికం సా
తాకా । సుగ్రీవాదివృత్తాంతవత్ । పతాకే వాసాధారణనాయకచి
్నన త్తదుపకారికత్వాత్' అని ధనికుని వ్యాఖ్య. సాహిత్యదర్పణకా
ఁడును 'వ్యాపి ప్రాసంగికం, వృత్తం పతాకే త్యభిధీయతే' అని వ్రాసి
యున్నాఁడు. ప్రధానేతివృత్తమునకు సహకారియై గ్రంథాంతమువఱ
ఉండునది పతాక యని వీరియభిప్రాయము. (An episode which
as no purpose in itself but is put in by the author
or serving as a foil to the principal theme—Profes-
or P. V. Kane in his edition of the Harsha Charita
otes P. 12). అట్టివి తిరువనంతపురనాటకములఁ గల వని పలువు
ాహించుచున్నారు. స్వప్నవాసవదత్తమునఁ బద్మావతియొక్కయు, అభి
ేకనాటకమున సుగ్రీవుని యొక్కయు, ప్రతిమానాటకమున భరతుని

యొక్కయును, బాలచరితమున సంకర్షణునియొక్కయు వృత్తాంతములును బతాకకుదాహరణములుగ వీరు గైకొనుచున్నారు. అందువలన బాణవచనము సంపూర్ణముగ నీనాటకములకు వర్తించుచున్న దని మనము దెలిసికొనవలసియున్నది.

తిరువనంతపురనాటకముల నాట్యశాస్త్రవిశేషములు మఱికొన్ని గలవు. ఆకాశభాషితము పెక్కుతావుల వాడఁబడినది. నాటకేతివృత్తము త్వరగ నడచుటకై వార్తాహరణమునకుఁ బోయినభటులు తత్క్షణమే తిరుగఁ బ్రవేశించి రని వర్ణింపఁబడినది. 'నిష్క్రమ్య ప్రవిశ్య' అని పెక్కునాటకములఁ గలదు. తగినయవకాశ మీయక పాత్రముల నిట్లు ప్రవేశనమొనర్చుట కాళిదాసాదులనాటకములయందు గానరాదు. అభిషేకనాటకమున రామరావణయుద్ధమును విద్యాధరత్రయము వర్ణించుటయుఁ, బంచరాత్రమున దుర్యోధనుని యజ్ఞమును బ్రాహ్మణత్రయము ప్రశంసించుటయు, నూరుభంగమున గదాయుద్ధమును చారత్రయము వర్ణించుటయు నేకకర్తృత్వమునే సూచించుచున్న దనియును వింటర్నిట్జ (Winternitz) గా రభిప్రాయపడుచున్నారు.

10 దండికావ్యాదర్శమున (2-226).

'లింపతీవ తమోఽంగాని వర్షతీవాంజనంనభః' అను శ్లోకపాదమునందలి యలంకారములు విమర్శింపఁబడినవి. ఇది కొందఱుపండితు లూహించినటుల సుభాషితముకాదు. ఆలంకారికులు కావ్యనాటకకర్తలను విమర్శించుటయే సహజము కాని యాలంకారికగ్రంథములనుండి కావ్యనాటకకర్తలు శ్లోకములఁ గైకొందు రనుట యుక్తియుక్తముకాదు. పైశ్లోకపాదము బాలచరిత చారుదత్తములందుఁ గన్పట్టుచున్నది. అందువలన బాలచరితచారుదత్తముల రచించిన కవియు దండిమహాకవికిఁ బూర్వుఁడనుట నిస్సంశయము. వల్లభదేవ శార్ఙ్గధరు లీశ్లోకమును విక్రమాదిత్య మేంఠుల కంటఁగట్టిరి. అది ప్రమాణరహితము. మృచ్ఛకటికమునందును గల దనిన మృచ్ఛకటికాచారుదత్తములకుఁ గలసంబంధము ముందు విమ

ర్శించి చారుదత్తమే మృచ్ఛకటికమున కాధార మని నిరూపింపఁబడును.

మఱియుఁ గావ్యాదర్శము (II- 267) నందలి యీశ్లోకమును స్వప్నవాసవదత్తమునఁ గల శరచ్చంద్రాంశుగౌరేణ (IV- 7) యను దానితోఁ బోల్చి చూడుఁడు.

ఆనందాశ్రు ప్రవృత్తం మే కథం దృష్ట్వైవ కన్యకామ్ ।

అక్షి మే పుష్పరజసా వాతోద్ధూతేన దూషితమ్.

కావ్యా—II-267.

ఇందలి భావసాదృశ్యమును గమనించినచో స్వప్నవాసవదత్త కర్త యగు భాసుఁడు దండికిఁ బూర్వుఁ డనుట నిర్వివాదాంశముకదా ? దండిమహాకవి క్రీ. శ. ఏడవశతాబ్దమునఁ గలఁ డని విమర్శకులు గైకొనుచున్నారు. బాలచరితచారుదత్తస్వప్నవాసవదత్తముల రచియించినభాసుఁడాతనికిఁ బూర్వుఁ డగుటవలన నేడవశతాబ్దమునకు ముందుండె ననుటయే యుక్తము.

11. దిఙ్నాగాచార్యవిరచిత మగు 'కుందమాల' యను నాటకమున 'శుశ్రూషితవ్యః ప్రతిమాగతో మహారాజః' అని కలదు. (అంక-1-పుట10).[1] కవి దిఙ్నాగుఁడా ధీరనాగుఁడా,వీరనాగుఁడా యనువిషయ మింకను సంశయగ్రస్తమై యున్నది. దిఙ్నాగకవి క్రీ. శ. 5, 6 శతాబ్దములవాఁ డనియును, 'దిఙ్నాగానాం పథిపరిహరన్' అను మేఘసందేశ శ్లోకభాగము కాళిదాసుని కతఁడు సమకాలికుఁ డని సూచించుచున్న దనియునుఁ గొందఱు వ్రాయుచున్నారు. ఆశ్లోకము ప్రక్షిప్త మనియును, నొకవేళ నది మేఘసందేశములోని దయినను దానియం దట్టిగాథ లేమియును ధ్వనించుట లేదనియును మఱికొందఱి మతము. కుందమాలా ప్రకాశకులు దమ యుపోద్ఘాతమున నీగ్రంథ మయిదవశతాబ్దాదియందు రచింపఁబడియుండు నని యూహించుచున్నారు.

'ప్రతిమాగతో మహారాజః' అను కుందమాలావాక్యమువలన దిఙ్నాగుఁడు భాసుని ప్రతిమానాటకమును స్మరించియే యటులు వ్రాసి

1. ఈ గ్రంథము దక్షిణభారతీగ్రంథమాలయందుఁ బ్రకటింపఁబడినది.

యుండునని తోఁచుచున్నది. ప్రతిమానాటకకర్తయు దిఙ్నాగునికిఁ బూర్వుఁడై యుండును. భాసమహాకవినాటకమునఁ దక్క మఱి యెచ్చటను బ్రతిమాగృహనిర్మాణము గానరాదు. తమ పూర్వులకుఁ బ్రతిమాగృహనిర్మాణ మొనర్చి వారిని బూజించుట ప్రాచీన హైందవసంప్రదాయమై యుండవగును.

ఈవిషయమువలన శ్రీహర్షునికాలమునఁ గలధావకుఁడే భాసుఁడనువాద మసాస్త్త మయిన దనియుఁ బ్రతిమానాటకకర్త యగు భాసుఁడయిదవశతాబ్దమునకుఁ బూర్వుఁడై యుండు ననియు భాసవాదు లగు మంకడ్ గారు వ్రాయుచున్నారు.[1] వీరివాదమును విమర్శించుచు కాణే, చింతామణిగార్లు భండార్కరుప్రాచ్య పరిశోధకసంఘపత్రికయందే వ్యాసములను వ్రాసియున్నారు. ప్రతిమాశబ్దమునుబట్టి ప్రతిమానాటకము దిఙ్నాగునికిఁ దెలియు ననుట సరి కా దని వీరియాశయము.[2] వీరివాద మసమంజసము. ప్రాచీనహైందవులు తమపూర్వులను బ్రతిమారూపముగ నర్చించుచుండి రని మనకుఁ బ్రతిమానాటకమునుండియే తెలియుచున్నది. అట్టి సంప్రదాయమును దిఙ్నాగుఁడు ప్రతిమానాటకమునుండి గైకొని తనగ్రంథమునఁ జేర్చికొని యుండు నని మన మూహింపవగును. మహాకవి కాళిదాసుఁడును దనరఘువంశమున (సర్గ 14-శ్లో 15.) 'బాష్పాయమాణో బలిమన్నికేత మాలేఖ్యశేషస్య పితు ర్వివేశ' అని వర్ణించి యున్నాఁడు. ప్రతిమారూపమునకు మాఱుగ నిట నాలేఖ్యమునే కవి వర్ణించినను, నిదియుఁ బైసంప్రదాయమునే స్మరియింపఁజేయుచున్నది.

12. ప్రతిజ్ఞాయౌగంధరాయణములోని (అంక. 4- శ్లో. 3).

నవం శరావం సలిలస్యపూర్ణం
సుసంస్కృతం దర్భకృతోత్తరీయమ్
తత్తస్య మాభూ న్నరకంచ గచ్ఛేత్
యో భర్తృపిండస్య కృతే న యుధ్యేత్.

---

1. Annals of the Bhandarkar Oriental Research Institute Vol. IX-P. 333-334.
2. Do. Vol X-P. 155 & P. 157.

అనుశ్లోకము కౌటిల్యునియర్థశాస్త్రమునఁ గననగుచున్నది. (అధి 10. అధ్యాయ. 3) అర్థశాస్త్రము క్రీ. పూ. 3 శతాబ్దమున రచియింపఁబడెననియు, భాసునిశ్లోకమును గౌటిల్యుఁ డుదాహరించె ననియు గణపతిశాస్త్రిగారు వ్రాసియున్నారు. పాశ్చాత్యవిమర్శకు లగువింటర్నిట్జ (Winternitz), జాలీ (Jolly), కీత్ (Keith) మొదలగువారు క్రీ. శ. 3, 4 శతాబ్దములలో నాగ్రంథము రచియింపఁబడి యుండవచ్చునని తలంచుచున్నారు. అది మన మంగీకరించినచో భాసుఁడు క్రీ. శ. 3, 4 శతాబ్దములకుఁ బూర్వమున నుండియుండును. వామనుఁ డీశ్లోకము నందలి నాల్గవపాదమును తనగ్రంథమున నుదాహరించెనని యిదివఱలో గ్రహించియున్నాము. పైశ్లోకసందర్భమును బరిశీలించినచో భాసుఁడు కౌటిల్యునిగ్రంథమునుండి యాశ్లోకమునుఁ గైకొనియె ననుట సమంజసముగఁ గన్పట్టదు. ప్రతిజ్ఞానాటకకర్తయు, కౌటిల్యుఁడును మఱియొకగ్రంథమునుండి గైకొని రనుటయును యుక్తము కాదు. అర్థశాస్త్రకర్తయే భాసునిశ్లోకమును గైకొనియె నని 'అపీహశ్లోకో భవతః' అను నర్థశాస్త్రవాక్యము సూచించుచున్నది. ఈశ్లోకము మనునీతియను గ్రంథమున గూడఁ గల దని మానవల్లి రామకృష్ణకవిగారు వ్రాయుచున్నారు.[1] అది మనకు లభించియుండ లేదు.

13. సోమప్రభాచార్యుఁడు (12 వ శతాబ్దము) తనకుమారపాల ప్రతిబోధ[2]మనుప్రాకృతకావ్యమునఁ బ్రతిజ్ఞాయౌగంధరాయణమునందలి యుదయనకథను వర్ణించుచు నందలిశ్లోకము (III-9) నొకదానినిఁ గైకొని సంస్కృతముననే తనగ్రంథమునఁ జేర్చియున్నాఁడు.

యది తాం చైవ తాం చైవ తాం చై వాయతలోచనామ్
న హరామి నృపస్యార్థే నాహం యౌగంధరాయణః॥

---

1. Third Oriental Conference Madras - Summary of Papers - Page 4.

2. బరోడాప్రతి పుట - 81.

శ్రీరస్తు.

రఘునాథ రామాయణము.

(శ్రీమద్రామాయణము.)

బాలకాండము.

—: ప్రథమాశ్వాసము. :—

కృత్యాదిమంగళాచరణాదికము.

శా. శ్రీసీతాలలితాంగి యంకమున రంజిల్లంగ నంగాంగలీ
లాసంగంబునఁ జెంగలించుచును గల్పద్రుస్ఫురచ్ఛాయ ను
ద్భాసిప్రోన్నతరత్నపీఠమున మోదం బొప్పఁగా నుండు నా
కౌసల్యాసుతుఁ డిచ్చు మాకు నెపుడుం గళ్యాణసాకల్యముల్. ౧

సీ. అనివార్యమాత్సర్యహారిరత్నాకర
కాంచీమతల్లి యే కాంతతల్లి
మానిసమ్మానితానూనతత్త్వజ్ఞాన
వాసనోత్కంఠి యే వనితతండ్రి
పౌలస్త్యజయపటుప్రౌఢబాహాటోప
విశ్వోపకర్త యే వెలఁదిభర్త
సురనాథసాహాయ్యకరణసముద్దామ
భుజధామసీమ యే పొలఁతిమామ
యాపరమమంగళైకవిఖ్యాతచరిత
జగదభిష్టుతపావనసుగుణజాత
సీత శీతలదృష్టివిశేషలీల
చేత రంజిల్ల మమ్ముఁ బోషించుఁగాత. ౨

ఉ. రామునియాజ్ఞ చేకొని తరంగకులాకులసత్త్వసంకులో
ద్దామగభీరసాగరము దాఁటె జవం బలరంగ నెవ్వఁడుం
డామరుదాత్మజాతుఁ డసహాయబలుండు సహాయుఁడై మము
న్రామకథాపయోధి జవనంబున దాఁటఁగఁ జేయుఁగావుతన్. 3

మ. పదమంజీరఝుళంఝుళార్భటి జటాబంధామృతాంధస్తటి
న్యుదయద్భంగఘుమంఘుమస్వనము తందాద్యన్మృదంగధ్వనిం
బొదలింపంగ నటించు నాటినటుఁ డింపుల్మీఱ నాడించుఁగా
త దయన్ స్వద్రసనాగ్రరంగమున వాగ్ధాటీనటి న్నాటికిన్. ౪

చ. తనతనుకాంతిరేఖ నిది దాల్చి నటించుఁ దలంచి సంతసం
బొనర హరిన్మణిప్రభల నొప్పు శుకంబును బూని దానికి
న్నెనరు చెలంగ సత్కళల నేర్పుచునుండు ధరాధరేంద్రనం
దన ఘనవాగ్విశేషకలన న్వెలనొప్పఁగ మాకు నీవుతన్. ౫

మ. వదనాంభోజవిహారివాగ్వరతనూవ్యావల్గదంఘ్రిద్వయాం
గదనాదంబులభంగి వేదములు వక్కాణించుచుం బ్రేమ నా
రదవీణాంచితసామగానముల మోరల్దిద్దు పెన్వేల్పు భూ
రిదయ న్మాకుఁ జిరాయురభ్యుదయసుశ్రీసంభ్రమం బీవుతన్. ౬

చ. చదివినయాకులం జిలుక చక్కఁగ ముక్కున దిగ్గఁద్రోయుఁగాఁ
బొదలుసువర్ణశోభఁ దగుపుస్తకముం గమనీయశయ్యచేఁ
జదువును దివ్యమానులకు శాస్త్రము లన్నియు నర్థసంపదం
బదరక తెల్పుభారతి యభంగురవాఙ్మయభంగు లీవుతన్. ౭

క. ఛందోమయభారతి భువి
ముందుగ నెవ్వనిముఖాబ్జమున విలసిల్లెం
బొందుగ నయ్యాదికవి
న్వందనములు చేసి తలఁతు వాక్సిద్ధికినై. ౮

క. వేదములచిక్కు లెడలిచి
వేదార్థములే పురాణవితతులుగా ను
త్పాదించి కీర్తి మించిన
వేదవ్యాసులఁ దలంచి వినుతింతు మదిన్. ౯

సీ. కాళికాముఖపీఠికాసారభోర్మిక
కవితారసోల్లాసుఁ గాళిదాసు
శ్లాఘనీయశ్లోకశతహృద్యదర్థసం
ప్రాప్తదీప్తశరీరు నలమయూరు

ననవద్యగద్యవిద్యాసముద్ద్యోతిత
విస్తరకవనప్రవీణు బాణు
సౌశబ్ద్యగుణహృద్యసందర్భరసలుబ్ధ
లబ్ధవర్ణార్పితశ్లాఘు మాఘు
నవరసాంచితనాటకనటితవాగ్వి
భూతి భవభూతి సాహితీకీర్తి గలుగు
దండి పొగడిత కొక్కిన దండిఁ బొగడి
వెండి గలపూర్వసుకవుల వినుతిసేసి.

ఉ. పంచమవేద మైపరఁగు భారత మంధ్రవచోవిలాసము
ల్మించఁ బ్రబంధము లొన్నడివి మే లని సత్కృవు లెల్లఁ దమ్ముఁ బ
జించఁ గవిత్రయం బను ప్రసిద్ధి వహించి యశస్సమృద్ధి వ
ర్ధించి చెలంగు నన్నయఘనుఁ దిక్కన నెఱ్ఱనసీమఁ గొల్చెదన్.

క. నానాశాస్త్రపురాణ
జ్ఞానము సందర్భమునఁ బొసంగఁగఁ గృతు లె
న్నేని రచించి మించిన
శ్రీనాథునివచనవైఖరి స్మదిఁ దలఁతున్.

ఉ. శ్రీకరవాగ్విశుద్ధి విలసిల్లుకవు ల్రసనిర్ఝరీపరీ
పాకము మించఁ బల్కువగఁ బల్కఁగ నేర్చిరె యొంకు దుష్కవు
ల్కోకిలసంఘము ల్మధురకోమలలీలలఁ బల్కఁ గాకలీ
కాకువిశేషసుస్వరము కాకులమూఁకలు పల్కనేర్చునే.

సీ. మృదుశబ్దపారంపరీపరీపాకంబు
లోకంబు నవసుధాప్లుతము సేయఁ
గండశద్రసగర్భసందర్భసంశుద్ధి
బుద్ధిమంతులతలంపులు గరంప
భంగ్యంతరధ్వనివ్యంగ్యవైభవరీతి
నాతియుఁ బోలె నానంద మొసఁగ
నుల్లసద్బహువిధాక్షరోల్లేఖవైచిత్ర్య
చిత్రితప్రతిమలు శిరసు లూఁపఁ

కవిత చెప్పంగనేర్చు సత్కవులకైనఁ
బ్రాఁతు లొనరింతు, శంకాకరమ్ము లైన
పెలుచఁగబ్బపుదబ్బఱుంకులను జెవులు
సోఁకుచువారలపై నైన నోఁకువఁజాల. ౧౪

మహాస్రగ్ధర. కణభుగ్గ్రంథాబ్ధిమీనుల్ ఘనపదపదవీగాఢసద్గ్రాహలీలా
ఫణభృద్భర్తల్, ప్రకృష్యత్ప్రతిభటకవిహృద్భల్లవాగ్ఝల్లరుల్లా
తూణికాలంకారికాగ్రేసరులు నగుబుధుల్ సత్కృతుల్ సేయుచోటన్
గణనామాత్రాతిగర్వగ్రహిలకుకవిసంఘంబు లేమూల నుండున్. ౧౫

క. పలుకఁగవలె నవరసములు
గులుకం బద్యములు చెవులకున్ హృద్యముగా
నళుకక యటు గాకున్నం
బలుకక యుండుటయె మేలు బహుమానముగన్. ౧౬

క. సందర్భము నవరసని
ష్యంది యగుచుఁ గవులచెవులఁ జవులుదవుల నిం
పొందినఁ దగుఁగా కూరక
యొందకకుకులు గూర్చుకవిత యొందం బగునే. ౧౭

క. మాటికి రసపరిపాటికి
మీటికవులు మెచ్చి మేలు మే లనఁ గూర్తుం
దేటగ రామాయణకథ
మాటలపొంకికలు గుమగుమఁ బిసాళింపన్. ౧౮

వ. అని యిష్టదేవతానమస్కారంబును బురాతనాధునాతనమహాకవిపురస్కారంబును గుకవితిరస్కారంబునుం గావించి యే నొక్క ప్రబంధంబు విద్వచ్ఛ్రోత్రవిహృద్యసౌశబ్ద్యగుణబంధబంధురనవరసాస్పదపదనిబంధంబుగాఁ జేయ నూహించి యున్నచో నొక్కనాఁటి వేకువ నద్భుతంబుగ మద్భాగ్యవశంబున. ౧౯

సీ. శ్రవణకుండలములు చంద్రు గెల్చిన నెమ్మొ
    గమునకు నీరాజనము లొసంగ

మొలకనవ్వద్దాల గెలిచిన చెక్కుల
        కడలకుఁ దెల్లపావడలు వీవ
బంగరువిలు వైరిఁ బరిమార్చు కేలికిఁ
        గనకాభిషేకంబు నొనరఁ జేయ
మంజీరరవము పద్మములభంగించిన
        పదముల బిరుదసంపదలు వొగడ
వెంట జయలక్ష్మివలె మచ్చెకంటి యోర్తు
నీడవలె నొక్క కొమరుండుఁ గూడి నడువఁ
గన్నుల దయారసంబు చిల్కంగ నొక్క
నీలవర్ణుండు నామ్రోల నిలిచె లీల.

క. నిలిచి ననుఁ బ్రేమఁ బేర్కొని
పిలిచి కృపారసము నిండి పెడఁగొందెడుచూ
పులఁ జూచి వేడ్క నవ్వుచుఁ
బలికె మృదుగభీరమధురబంధురఫణితిన్.

క. నీ విశ్వ డోకప్రబంధము
గావింపం దలఁచు కొఱఁగి కౌతుక మొప్పం
గా వచ్చితి నిను మెచ్చితి
భావంబున నేను రామభద్రుండఁ జుమ్మీ.

క. మామది సమ్మద మొదవఁగ
రామాయణకథయు నుడువు రఘునాథనృపా
నీమహిత వాగ్విలాసము
భూమిం బొగడొందు సుకృతములు చేకూరన్.

క. నీమృదుల వాగ్విలాసము
రామాయణకథయు శర్కరయుఁ బాలు బలెన్
ధీమత్కవిజిహ్వల నెం
తె మధురిమ వొదలుచుండ నెలకొనియుండున్.

గీ. అచ్యుతాభ్యుదయాదిమహాప్రబంధ
ములు రసోచితపదబంధములు సెలంగఁ

జాలఁ జెప్పితి వవి మాకు సమ్మదంబుఁ
దెచ్చె హెచ్చుగ నచ్యుతాధిపకుమార. ౨౫

క. కావున రామాయణకృతిఁ
గావింపు మదంకితమ్ముగా నవరసముల్
వేవేలువగలఁ దగ నా
నావిధసందర్భమార్గనైపుణి మెఱయన్. ౨౬

ఉ. శ్రీయొసఁగు న్యశోగరిమ చేకుఱుఁ బుణ్యఫలంబు లబ్బు దీ
ర్ఘాయువుగల్గు సంతతజయాభ్యుదయంబులు మించు సంపదం
బాయకపుత్రపౌత్రపరిపాటి ఘటిల్లుచు నుండు నెప్డు రా
మాయణసత్కథామహిమ నచ్యుతు శ్రీరఘునాథభూవరా. ౨౭

క. అని యానతిచ్చి చన నం
తన మేల్కని వేడ్క నెంతధన్యుఁడనో యేఁ
గనుఁగొంటిం గలలోపల
ఘను రఘువల్లభు నటంచుఁ గౌతుకమొప్పన్. ౨౮

ఉ. వెండియు నారఘూద్వహు నవీనకృపాఘనవీక్షణంబు లా
ఖండలరత్నకాంతిమదఖండనపంకితవిగ్రహప్రభా
మండలము న్మనోజ్ఞహాసమండితగండయుగంబుఁ గాండకో
దండవిరాజమానభుజదండములు న్మదిలోఁ దలంచుచున్. ౨౯

క. చొక్కుచు నతనికి వేమఱు
మ్రొక్కుచుఁ గనుఁగవ యొకింత మూయుచు వేడ్కల్
నెక్కొనఁగ నెట్టకేలకుఁ
జక్కఁగఁ గనుదెఱచి హర్షసంయుక్తుఁడనై. ౩౦

వ. కొలువుకూటంబున కేతెంచి కవిబుధోత్తములం బిలిపించి వారలతో
ని ట్లంటి. ౩౧

సీ. నాపాలిపెన్నిధి నాకులదైవంబు
ననుఁ గన్నతండ్రి న న్మనుచు నేత
నాముంగిట నటించు కామధుగ్ధేనువు
నాదండనుండు కుందనపుఁగొండ

నను నెల్లెడలఁ గాచికొను మేటివిలుకాఁడు
నను(గృపారసముచేఁ దనుపుఘనుఁడు
... ...
నాకుసారస్వతాబ్ధి యానందమొందఁ
జలుపుచంద్రుండు శ్రీరామచంద్రుఁ డెలమి
నాకుఁ గలలోనఁ బొడకట్టి మోదమొనరఁ
బలికెఁ గృతిసేయు మని కవిప్రవరులార. 3౨

గీ. అనిన విని వారు ప్రమదంబు నద్భుతంబు
నడర నీవెంతధన్యుండ వచ్యుతేంద్ర
వరకుమారక నీభాగ్యవైభవంబుఁ
బొగడఁ దరమ మర్త్యయుల శేషభోగి కైన. 33

క. అలఘుకరుణ శ్రీరఘుపతి
కలలోపల వచ్చి తనదుకథఁ గావ్యముగా
నిల నిలువఁజేయు మనుచుం
బలుకుట యరయంగ మిగుల భాగ్యము గాదే. 3౪

క. దేవునియందలిభక్తియు
భావింప నపూర్వ మెంచు భక్తిమహిమచే
దేవుఁడె తోడుతఁ బలికిన
దేవరభాగ్యంబు సన్నుతింపం దరమే. 3౫

క. తోయధు లన్నియు నొక్కటఁ
జేయిఁ దగ నీఁదఁ దలఁపు సేయుట గద రా
మాయణకథ యింతయుఁ గృతి
సేయఁగఁ బూనుటిది నీక చెల్లు నృపమణీ. 3౬

వ. భక్తసులభుం డగురఘువల్లభుండు నీకు శుభంబు లొనగూర్ప స్వప్నంబునం గనిపించి రామాయణంబుఁ గృతిసేయు మని యానతిచ్చెం గావున నీసుకృతంబు ఫలియించె నీకవిత్వమహిమయు మహీమండలంబునం బ్రసిద్ధం బగు నటన జగత్పవిత్రంబును విచిత్రోపకథాసంవి

ధానపాత్రంబగు నగు రామచరిత్రం బుభయభాషాధురంధరులు మెచ్చం బ్రబంధంబుగా నిబంధింపు మని పలుక నేను నాబుధోత్తములవాక్యంబులు నిష్టదేవతావాక్యంబులు నైక్యంబు నొందుటకు నానందంబు నొందించు తత్ప్రసాదలబ్ధం బగు కవిత్వంబుఁ దనుపయుక్తంబుగాఁ జేయుట యుచితం బని విచారించి యాదేవతాసార్వభౌమునకును- ౩౭

షష్ఠ్యంతములు.

క. శ్రీరామచంద్రునకుఁ గరు
ణారసముద్రునకు నతజనవ్రజశుభవి
స్తారణనిస్తంద్రునకుం
జారణగణవినుతఘనయశస్సాంద్రునకున్. ౩౮

క. ఖండపరశుకాండాసన
ఖండనపాండిత్యలసదఖండయశశ్శ్రీ
మండితదిఙ్మండలునకు
దండితశత్రునకు సురకృతస్తోత్రునకున్. ౩౯

క. దినకరవంశోత్తమునకుఁ
గనకమృగమృగవ్యకేళికాచతురునకున్
... ...
జనకల్మషహారణచిత్రచారిత్రునకున్. ౪౦

క. సూత్రామమణిసురుచిర
గాత్రునకుఁ గృపారసార్ద్రకందళవిలస
న్నేత్రునకు నలంకృతరవి
గోత్రునకున్ ధైర్యవిజితకులగోత్రునకున్. ౪౧

క. కౌసల్యానందనునకు
వాసవకృతవందనునకు వరమానిమనో
వాసునకు గండయుగళో
ద్భాసితసితమృదువిలాసదరహాసునకున్. ౪౨

శ్రీరస్తు.

లక్షణసారసంగ్రహము.

ప్రథమాశ్వాసము.

శా. శ్రీరామాధిపపాదపద్మయుగసంసేవామనీషాభిభూ
షారేఖోజ్జ్వలదివ్యమూర్తి వటుకాచాహుండు శౌర్యక్రియా
మారారాతికుమారవర్యుఁడు హనూమంతుండు మాకిచ్చు గం
భీరశ్రీకర కావ్యగుంఫనవచోభీష్టార్థముల్ సత్కృపన్. ౧

చ. సతతముఁ నేఁ ద్రిమూర్తులఁ ద్రిశక్తులఁ గొల్చి విచారకద్వయు
న్నతులనుదేల్చి వ్యాసుల మనంబున నుంచుక కాళిదాసు నెం
చి తెలుఁగుగాఁగ భారతము సేసినయట్టి కవిత్రయంబు సం
స్తుతు లొనరించి యాధునికసూరికవీంద్రతతి న్నుతించెదన్.

ఉ. త్ర్యక్షవరప్రసాదకవితాఢ్యుని వేమలవాడభీము, న
వ్యక్షతభక్తివిస్ఫురదనంతు ననంతుఁ, గవిత్వలక్షణా
ధ్యక్షులఁ గాచిరాజు బసవాఖ్యుని, భైరవు, నాచ్నదండి, వా
గ్వీక్షణకర్ణనేత యగు వెల్లఁకి తాతబుధేంద్రు నెన్నుచున్.

క. లక్షణ మెఱుఁగక కావ్యము
లీక్షణమునఁ గూర్తు మనుచు నెగురాడు కుక
వ్యక్షకుమారుల నదలిచి
లాక్షణికులు మెచ్చి వారి లా వణఁతు రిలన్.

వ. అని యిష్టదేవతాస్తుతిభాషణంబు ను, సుకవీశ్వరభూషణంబు ను,
కవిదూషణంబు నుం, జేసి "లక్షణసారసంగ్రహం బు" నుపక్రమించి
వాఁడ నై.

సీ. శ్రీహనుమద్వరస్థిరసత్త్వవిత్త్వద
త్తుండ భారద్వాజగోత్రజుండ
శుభకరశుక్లయజుశ్శాఖికాప్రభా
సురుఁడఁ గాత్యాయనసూత్రయుతుఁడ

మహినిఁ బొర్నంచాల మంచిరాజేంద్రుని
కాచధీమణిచెన్నఘనుని పౌత్రుఁ
డను సర్వశీరుసందనుఁడఁ గాస్యపగోత్ర
కలితుఁడై తగు నల్లగట్ల వైల
యార్య దౌహిత్రుఁడను లక్ష్మమాంబికాత్మ
గర్భజలధిచంద్రుఁడఁ జిత్రకావ్యధనుఁడ
ధారుణీశమాన్యుఁడను గందాళ యన్న
గారి శిష్యుఁడఁ బెద్దనకవివరుండ. ౬

వ. అయినసే నొక్కనాఁడు నిద్రించు సమయంబున- ౭

సీ. మకరకుండలకాంతినికరంబు జిగిమీఱు
చెక్కుల నటియింపఁ జెలఁగువాఁడు
కాంచనప్రభమించు కాయసమున్నతి
సమరాద్రిఁ బోల్పఁగా నమరువాఁడు
వాలజానుగమున వైరిదైత్యాబ్ధిని
కాయంబు విప్పఁగాఁ జేయువాఁడు
కౌపీన మేఖలాకటిసూత్రయజ్ఞోప
వీతచిహ్నములచే వెలయువాఁడు
భక్తజనపారిజాతమై పరఁగునెవ్వఁ
డట్టిహనుమంతుఁ డతిశాంతుఁ డధికకరుణఁ
గలను నను జేరవచ్చి సాక్షాత్కరించి
యాదరంబున నిట్లని యానతిచ్చె. ౮

క. ము న్నొకశతకము మాకుం
జిన్నపుడె సమర్పణంబు చేసితి వీఁకనున్
సన్నుతలక్షణకృతి యు
ష్మన్నామాంకితము సేయుమా యిపు డనినన్. ౯

వ. ఏనునుం గృతార్థుండ నైతి నని యా శ్రీరామచంద్రుదాసచంద్రునకు
భక్తిపూర్వకంబున ననేకసాష్టాంగదండంబులు సమర్పించి. ౧౦

క. నీపేర నంకితంబుగ
దీపితమతి ఛంద మొకటి తెనుఁగున గదుసం
క్షేపమునఁ జేతు నీకృప
ప్రాపున నని విన్నవించి యట మేల్కాంటిన్. ౧౧

వ. ఇట్లు కల గాంచి మేల్కాని యేతదర్థంబును గురువిద్వత్కవీంద్రు లగు
పెద్దలకు విన్నవించి తదీయానుగ్రహంబున భక్తియుక్తచిత్తుండనై. ౧౨

— షష్ఠ్యంతములు —

క. నలినజకుమారమానస
కలితేక్షణహేతుభూతకదనధరణికిన్
లలితపరిపక్వఫలమతి
గిళితామరమార్గమణికిఁ గీశాగ్రణికిన్. ౧౩

క. భూనుతమతికి రామ
క్ష్మానాయకదత్తముద్రికామణిభాస్వ
ద్భూమాదయపరిహృతసీ
తానలినముఖీమనోవ్యథాహిమతతికిన్. ౧౪

క. మదసంయుతపౌలస్త్య
త్రిదశరిపుప్రోత్తమ ... పురీభర్గునకున్
విదితమనోజవగతిగో
ష్పదీకృతనదీహృదీశపటుమార్గునకున్. ౧౫

క. అమ్రార్జునాదినగహృత
ధూమ్రాక్షమహాసురేంద్రధూర్తాక్షునకుం
దామ్రాననలక్ష్మ్యునకుం
గమ్రామితశౌర్యధుర్యకపిదక్షునకున్. ౧౬

అతులితగుణవంతున కా
శ్రితజనతరుతతివసంతునకు మాణవక
కృతజితకంతునకు ధరా
...త వెలఁబాఁపురీహనూమంతునకున్. ౧౭

వ. అంకితం బొనరించి సమర్పింప నొనర్పంబూనిన లక్షణసారసంగ్రహం
బునకు సంవిధానం బెట్టి దనిన. ౧౮

సీ. అక్షరజాత్యాదిలక్షణంబును గురు
లఘుసంజ్ఞ గణములు లాగుఁ గావ్య
రూపంబుఁ గవిసేవ్యరూపముల్ ప్రాసభే
దాదు లడకలు యతులగతులు
సరవితో నుక్తాదిషడ్వింశతిచ్ఛంద
ములఁగల సమవృత్తములవిధములు
నం దర్ధసమవిషమాఖ్యవృత్తంబులు
షట్ప్రత్యయంబులచందములును
జాడవృష్టిముఖ్యదండకంబులు లయ
గ్రాహు లార్య లందుఁ గందములును
గీతు లక్కరలకు రీతి వైతాళీయ
ములు రగడలు సీసములుఁ దెలుపుకు. ౧౯

వ. అం దక్షరక్రమం బెట్టి దనిన. ౨౦

సీ. ఆదులు పదియాఱు నచ్చులు స్వరము లౌఁ
గాదులు షట్త్రింశదక్షరములు
వ్యంజనములు హల్లు లనఁ దగు నివి యెన్న
నయ్యోనేఁబదియు రెం డైనసంఖ్య
నందు వర్గముల య్యో నైదు కచటతపల్
స్పర్శచిహ్నల నవి పరఁగి యుండు
యరలవ లంతస్థ లనఁ బొల్చుమీఱుచు
శషసహ లూష్మలన్ సంజ్ఞ మెఱయు
నమరు నరునాసికాఖ్యల ఙఞణనమలు
జనునికంఠతాల్వాదికస్థలము లెన్ని
దిటను నాదరూపమున నరెల్లి వెలయు
నక్షరప్రపంచ మిది యహోహో యక్షవైరి.

శా. దీనం దారలు బీజము ల్కులము సద్వృత్తు ల్విభు ల్లింగముల్
నానావర్ణ ఫలగ్రహామృత విషాల్పప్రాణసంజ్ఞా మహా
ప్రాణస్నిగ్ధలు రూక్షలు న్స్వరనృతిర్యగ్గౌరవోద్యగ్గతుల్
గానంగావలె మాతృకార్ణలుఁ జక్రస్థార్ణము ల్గానుగన్. ౨౨

— ఇంక నక్షత్రక్రమంబు. —

సీ. అద్వయ మశ్విని ఇద్వయి భరణి ఉ
ద్వయి ఋచతుష్క మగ్నియును బ్రహ్మ
ఏ చంద్రుఁ డైకార మీశుఁ డోఔ లది
తి కకార మమరదేశికుఁడు ఖగలు
ఫణి ఘఙల్ మఘ చ పుబ్బ ఛజ లుత్తర ఝఞల్
హస్త టఠల్ చిత్త యా డ యాశు
గము ఢణద్వయి విశాఖ తథదల్ ధయును ప
ఫలు మైత్ర శక్ర మూలలు బభమలు
సలిల విశ్వశ్రవణముల్ యరలు ధనిష్ఠ
యగు లకారంబు శతభిషగాఖ్య వశలు
పూర్వభాద్ర షసహ లహిర్బుధ్న్యతార
ళక్షల్ రేవతి యనెడి ఋక్ష మగును. ౨౩

క. కృతి మొదల నున్నవర్ణ
ద్వితయమునకుఁ బొందవలయు విభుపేరికిఁ ద
త్ప్రతిముఖవర్ణనముఁ గా
ర్పుతెలుఁ గెలుఁగవలె వధూవరులకుంబోలెన్. ౨౪

— భూతబీజాక్షరములు. —

సీ. అఇఉఋఌల్ పంక్తిగా నైదిడి యాక్రింద
నాదీర్ఘవర్ణంబు లైదు వ్రాసి
యట్ల నెకారాదు లాక్రింద నైదిడి
కాదివర్ణము లేను నట్ల వ్రాసి
నిడుచాలు లైదింట నిల్చు వదేసియు
శాగ్నిభూదకఖబీజాక్షరములు

ఖేదంబు మృతియు శ్రీ మోదంబు దారిద్ర్య
మును జేయుఁ గ్రమమున ననుచుఁ దెలిసి
భూతబీజాక్షరఫల మీరీతిఁ దెలిసి
యింకలోఁ హర్ష సంపద లిచ్చునెద్ది
యట్టి వర్ణంబె కృత్యాదిఁ బెట్టు సుకవి
సమరహృతదైత్యవీర కేసరికుమార. ౧౭

—కులంబులు.—

క. స్వరకచటవర్గములు భూ
సురు లగుఁ దపవర్గరవలు క్షోణిపతులు వి
డ్వరులు యలోష్మలు పాదజు
లరయఁగ శత్రులు కృతుల నాది నిడంగన్. ౧౮

—అధిదేవతలు.—

సీ. బ్రహ్మానలగణాధిపతియుగ్రనరసింహ
వామనషణ్ముఖహైమవతులు
భైరవజినయమనైరృతీశ్వరయుగ్మ
వాక్యేశయుగనందివనజహితులు
వరశివవీరేశవాసుదేవాశ్వినుల్
భద్రకాళీరుద్రపవనశిఖులు
సితకరివరుణలక్ష్మీసూర్యవాణీశ
భూతనృసింహులు లొప్పగ హలాద్యు
లరయ హరి భూమి కాముఁడు సిరియుఁ గాళి
యదితి కౌమారి వారాహి యష్టవసువు
లశ్వినులు వసంతుఁడు శంబరారి దుర్గ
యమరచాముండి హరుఁడు స్వరాదిపతులు. ౧౯

—స్త్రీలింగపుంలింగనపుంసకలింగములు.—

క. స్వరయుతములైన హల్లులు
పరఁగును స్త్రీలింగసంజ్ఞఁ బడి శూన్యమ్ముల్

ధరఁ బుంలింగము లచ్చులఁ
బొరయని వర్ణములు క్లీబములు శుభచరితా. ౨౮

—వన్నెలు.—

సీ. ఎఱుపు గౌరము నల్పు నెఱపసిమియు నల్పు
నల్పాదిషట్కంబునకుఁ దనర్చు
గౌరంబు నల్పును గౌరరాగంబులు
బుచతుష్కమునకు వర్తిలుచునుండు
ఏచ్చులు గౌరవం బెఱుపు కవర్గంబు
నల్పు తెల్పెఱుపును దెల్పు నల్పు
చఛజఝఞల్ నల్పెర్పు జాటవర్గ మెఱుపుఁ
దెల్పును బసిమియు నల్పునెఱుపు
తెల్పుఁ దథ లవి దధనలు నల్పు పసిమి
గౌర మగును పవర్గంబు గౌరనీల
గౌరశోణమేచకకాంతి గలవి యరలు
నల్పెఱుపు లవల్ పసిమియుఁ దెల్పు నగును. ౨౯

వ. మఱియును. 30

గీ. పసిమి యెఱుపు నెఱుపుఁ బటుగౌర మూష్మలు
గౌరధవళకాంతి గలవి శక్షు
లిన్నివర్ణములకు నీరీతి వన్నెల
పొంక మెఱిఁగి మొదలఁ బూన్చు సుకవి. 31

— అక్షరఫలవర్ణనియమము. —

సీ. సిరు లాదిషట్కమ్మిడు బుచతుష్కంబు కీ
డేచ్చులు ను కవర్గమిచ్చు శుభము
చెడుకీర్తులు చకార మిడు ఛజల్ మంచివి
ఝఞలు సంపు టరల్ వొసఁగవు డఢలు
శుభము నశుభ మొనర్చును వస్తుదము ణకా
రము తథల్ గతవిఘ్న మమరి యాను

దధ లిడు ధృతి తాపదము నవర్ణము పవ
ర్గము మదభ్యారోగ్యకాంత్యభదము
యరలవల్ శ్రీప్రదాహజాడ్యవిభవములు
సౌఖ్యఖేదమోముక్తులు శషసహలిఁడు
శక్షలల్ జాడ్యసంపత్కళల్ ఘటించు
నని ఫలమెఱింగి కృతినిల్పవలెఁ సుకవి. 3౨

— గ్రహములు. —

క. భువి నకచటతపయలు స
ప్తవర్గములు వానికిని బ్రభంజనతేనయా
రవిభౌమసౌమ్యభార్గవ
నవభుగ్వరమంత్రిసౌరిచంద్రులు గ్రహముల్. 33

—అమృతవిషాక్షరములు—

గీ. అమృతవర్ణము లఘువులైనట్టి లిపులు
హీన దీర్ఘము లగ్గిన విషము లయ్యె
నట్టి దీర్ఘాక్షరము లగాక యలరఁ గృతుల
మొదల బుజువర్ణములు కూర్పఁ గదియు శుభము. 3౪

—అల్పప్రాణమహాప్రాణములు.—

క. అలవర్గసమూష్మటవ
ర్గలవి మహాప్రాణము లవి గాక మిగిలియు
న్న లిపులె యల్పప్రాణం
బు లింకలో నిడు నివి శుభములు కృతిమొదలన్. 3౫

—స్నిగ్ధరూక్షలు.—

గీ. మొదల నిట్టి యల్పప్రాణములె సజాతి
యుతము లై స్నిగ్ధ లౌ శుభ మొనరఁజేయు
నల మహాప్రాణములు స్వపరాక్షరయుత
ము లయి రూక్ష లౌ నివి యాది నిలుపఁదగదు 3౬